వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 11 విశాఖపట్నం, 13 అక్టోబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఉత్తరాంధ్ర అభివృద్ధికే పరిపాలనా రాజధాని



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు తప్ప, ఈ ప్రాంత ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖను రాజధానిగా కోరుకోవడం లేదని పచ్చ పార్టీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంత బాధ వచ్చినా బయటకు చెప్పుకోరని, తమకు ఫలానాది కావాలని కూడా కోరుకోరని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇక్కడ ప్రజల దుస్థితిని గమనించి, ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేయడానికి విశాఖ పరిపాలన రాజధానిగా చేస్తున్నారని ఆయన అన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద ఎప్పుడైనా దృష్టి సారించరా? విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు తదితర వర్గాలు ఉద్యమస్ఫూర్తితో విశాఖ గర్జనకు మద్దతు తెలుపుతూ ఉంటే, దాన్ని చూసి భయపడి, ఉద్యమాన్ని పక్కదోవ పట్టించేందుకు, చంద్రబాబు నాయుడు తన అనుకూల మీడియాతో అబద్ధపు వార్తలు వండి వడ్డిస్తున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఈనాడు దినపత్రిక ప్రస్థానం విశాఖ నుంచి ప్రారంభమైందని, అదే పత్రిక ఇప్పుడు విశాఖ అభివృద్ధిపై విషం కక్కుతోందని ఆయన అన్నారు. దీంతో పాటు మరికొన్ని పత్రికలు కూడా ఉత్తరాంధ్ర ప్రగతికి మోకాలడ్డు తున్నాయని, దయచేసి ఈ పత్రికలు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీయవద్దని అమర్నాథ్ చేతులు జోడించి అభ్యర్థించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పట్లేదు కానీ, అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఏం చేశారని మమ్మల్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అమర్నాథ్ అన్నారు. గడిచిన ఎన్నికల్లో విశాఖ ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని, ఆ విశ్వాసం కూడా లేకుండా ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షలు దెబ్బతీసే విధంగా చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దయచేసి ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్లను హేళన చేయొద్దని చంద్రబాబు నాయుడుకి మంత్రి అమర్నాథ్ హితవు పలికారు. విశాఖ రాజధానిగా చేసే అంశంపై మా వాదనలు వినిపిస్తున్నా%శ%... మీ వాదనలు కూడా వినడానికి సిద్ధంగా ఉన్నామని అమర్నాథ్, చంద్రబాబును ఉద్దేశించి అన్నారు.

## విశాఖలో తెలుగు సినిమాల ఫిల్మ్ ఫెస్టివల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో 68వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు అవార్డులు సాధించిన తెలుగు సినిమాలను మూడు రోజుల ఫిలిం ఫెస్టివల్‌లో ఉచితంగా ప్రదర్శించనున్నట్లు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఆచార్య ఎన్ఏడి పాల్, కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. సోమవారం ఏయు మానవ అభివృద్ధి కేంద్రం హాల్లో ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13, 14, 15 తేదీల్లో ఏయూ మానవ వనవుల అభివృద్ధి కేంద్రం సెమినార్ హాల్లో ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు చిత్రాల ప్రదర్శన ఉంటుం దన్నారు. 13న దర్శకుడు కొరుకొండ రేవంత్ రూపొందించిన (నాట్యం) 14న దర్శకుడు సందీప్ రాజ్ రూపొందించిన (కలర్ ఫోటో), 15న దర్శకురాలు సుధా కొంగర రూపొందించిన (ఆకాశమే నీ హద్దురా ' సూర్య నటించిన') ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ చిత్రాలు తిలకించేందుకు ఉచిత ప్రవేశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని సినీ ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ జాయింట్ కోఆర్డినేటర్ ఆర్. శివకుమార్, డాక్టర్ ఆర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కాండ్లా వద్ద మల్టీపర్పస్ కార్గో బెర్త్ అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం



**విజయవాడ, (పీఐబీ):** పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ విధానంలో కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్త్ అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు నిర్మాణానికి 2,250.64 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మొత్తం ఖర్చులో 1719.22 కోట్ల రూపాయలను మల్టీపర్పస్ కార్గో అభివృద్ధికి ఏర్పాటైన సంస్థ ( బెర్తు వెంబడి డ్రెడ్జింగ్ పనులు, టర్నింగ్ సర్కిల్, అప్రోచ్ ఛానల్ పనులు), మిగిలిన 531.42కోట్ల రూపాయలను సాధారణ వినియోగదారు యాక్సెస్ ఛానల్ నిర్మాణం, మూలధన డ్రెడ్జింగ్ మరియు సాధారణ వినియోగదారు రహదారి నిర్మాణం కోసం రాయితీ సంస్థ ( దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ) సమకూరుస్తాయి.

నిర్మాణం పూర్తైన తర్వాత భవిష్యత్ బహుళార్థసాధక కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) అవసరాలను తీర్చడానికి ఈ బెర్తు ఉపయో గపడుతుంది. 2026 నాటికి రవాణా అవసరాలు 2.85 ఎంఎంటీపిఏ వరకు మరియు 2030 నాటికి 27.49 ఎంఎంటీపిఏ వరకు ఉంటాయని అంచనా. కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి ట్యూన్ టెక్రా వద్ద మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్తును అభివృద్ధి చేయడం వల్ల ఉత్తర భారతదేశం (జమ్మూ కాశ్మీర్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు)లో ఉన్న విస్తారమైన లోతట్టు ప్రాంతాలకు కంటైనర్ టెర్మినల్ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రయోజనాలు అందించడంతో పాటు కాండ్లా రేవు సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రాంత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, నూతన ఉపాధి అవకాశాలు కల్పించడానికి దోహదపడుతుంది.

ఎంపిక చేసిన సంస్థ బీఓటీ పద్ధతిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతుంది. అయితే, దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ సాధారణ వినియోగ సౌకర్యాలను అభివృద్ధి చేస్తుంది.

(మిగతా 2లో)

## ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణులకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు అందాలని అన్నారు. ఈ విషయమై రెండు రోజులుగా విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాల్లో పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు,యం.ఎల్.ఎస్ గోదాములు తనిఖీ చేశామన్నారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగుపడాలన్నారు. కేంద్రాల్లో విద్యార్థుల హాజరు సక్రమంగా నమోదు చేయాలన్నారు. పిల్లల జ్ఞాపకశక్తి ,ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రమంతా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కును అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మొబైల్ రేషన్ వాహనాల ద్వారా అందిస్తున్న బియ్యం కు బదులుగా డబ్బు పంపిణీ వంటి అవకతవకలకు పాల్పడినట్లయితే సంబంధిత రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం 2013 అమలుకు అధికారులు కృషి చేయాలని, కమిషన్ చైర్మన్ క్షేత్రస్థాయి

(మిగతా 2లో)

## "కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ ఎగ్జామినేషన్ - 2022" పోటీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూపీఎస్సీ నిర్వహించబోతున్న '' కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ ఎగ్జామినేషన్ - 2022'' పోటీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 15, 16 తేదీలలో యూపీఎస్సీ కి సంబందించి ''కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ ఎగ్జామినేషన్ - 2022'' పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 1273 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు యూపీఎస్సీ గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను యూపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో సుమబాల సూపరింటెండెంట్, యూపీఎస్సీ అధికారులు, జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజీ ల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు, (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

### కాండ్లా వద్ద మల్టీపర్పస్ కార్గో బెర్త్ అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రాజెక్టు వివరాలు:

అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక నిర్మాణ సంస్థను ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రైవేట్ డెవలపర్/బిల్డ్ ఆపరేట్ & ట్రాన్స్ఫర్ ( బీఓటీ) ప్రాతిపదికన ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలి. రాయితీ పొందే సంస్థ (ప్రైవేట్ డెవలపర్/ బీఓటీ ఆపరేటర్) ఒప్పందం ప్రకారం ప్రాజెక్ట్ రూపకల్పన, ఇంజనీరింగ్, ఫైనాన్సింగ్, సేకరణ, అమలు, ప్రారంభం, నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఈ ఒప్పందాన్ని రాయితీ అధికారం గల సంస్థ (దీనదయాళ్ పోర్ట్) అమలు చేస్తుంది. గుర్తించిన సరుకుల రవాణా, నిర్వహణకు గుత్తేదారు 30 సంవత్సరాల కాలానికి బాధ్యత వహిస్తాడు. . సాధారణ యాక్సెస్ ఛానల్ మరియు సాధారణ వినియోగదారు రహదారి వంటి సాధారణ సహాయక మౌలిక సదుపాయాలకు రాయితీ అథారిటీ (దీనదయాళ్ పోర్ట్) బాధ్యత వహిస్తుంది.

ఒకేసారి నాలుగు నౌకలను నిర్వహించడానికి ఆఫ్-షోర్ బెర్తు సౌకర్యం, అనుబంధ సౌకర్యాల కల్పన కోసం రూ.1,719.22 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడతారు. సంవత్సరానికి 18.33 మిలియన్ టన్నుల నిర్వహణ సామర్థ్యాన్ని ప్రాజెక్టు కలిగి ఉంటుంది.

తొలుత 1,00,000 డెడ్‌వెయిట్ టన్నేజ్ సామర్థ్యం కలిగే 15 ఏం డ్రాఫ్ట్ నౌకల రవాణా అవసరాలను ప్రాజెక్టు తీరుస్తుంది. దీనికోసం 15 ఎం డ్రాఫ్ట్‌తో రాయితీ అథారిటీ ఛానెల్ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు కల్పించి నిర్వహిస్తుంది.ఒప్పందం అమలులో ఉండే కాలంలో 18 మీటర్ల డ్రాఫ్ట్ కలిగిన నౌకల రాకపోకల కోసం బెర్తులను లోతు చేయడం, టర్నింగ్ సర్కిల్ వెడల్పు చేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్మాణ సంస్థ స్వేచ్ఛ కలిగి ఉంటుంది. రెండు సంస్థలు అవగాహనకు వచ్చి వ్యయ భాగస్వామ్యం, ఇతర సంబంధిత అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు అములు చేయాల్సి ఉంటుంది. అధిక ఆటుపోట్ల సగటు పెరుగుదల ప్రకారం, రాయితీదారు కు అందుబాటులో ఉంచబడే యాక్సెస్ ఛానెల్ డ్రాఫ్ట్ గరిష్ట డ్రాఫ్ట్‌గా పరిగణించబడుతుంది.

భారతదేశంలో పన్నెండు ప్రధాన ఓడరేవులలో ఒకటిగా దీనదయాళ్ ఓడరేవు ఉంది. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ గల్ఫ్‌లో భారతదేశం పశ్చిమ తీరంలో దీనదయాళ్ ఓడరేవు ఉంది. ఉత్తర భారతదేశానికి ప్రధానంగా జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలకు దీనదయాళ్ ఓడరేవు సేవలు అందిస్తోంది.

### ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే సరిచేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆహార కమిషన్ మెంబర్ కాంతారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్ ,విశాఖపట్నం డీఎస్ఓ సూర్య ప్రకాష్ రావు, అనకాపల్లి జిల్లా డీఎస్ఓ కె.వి.ఎల్.ఎన్ ప్రసాద్, విశాఖ డీఈవో చంద్రకళ , అనకాపల్లి డీఈవో రామలింగేశ్వరరావు , ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పౌరసరఫరాల శాఖ డిఎం, విశాఖపట్నం ఐ. రాజేశ్వరి , డిఎం అనకాపల్లి శ్రీలత , ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఎంఈఓ లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికీ లక్ష ఏభై వేల గృహాలను లబ్ధిదారులు కు అందించడమే లక్ష్యం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): :విశాఖపట్నం నగర పాలక సంస్థ : లో 13 లే అవుట్ లో ఈ నెల 21 22 తేదీలలో నగరం లో 11 మురికివాడల లో నిర్మించిన గృహాల తో బాటు పరవాడ అగనంపూడి లే అవుట్ లో నిర్మించిన గృహాలను భారీ మీటింగ్ లో లబ్ధిదారులకు మంత్రులు ఆదిమూలపు సురేష్ మునిసిపల్ శాఖా మంత్రి మరియు గుడివాడ అమర్నాధ్ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు ఎం ఎల్ ఏ ఎం ఎల్ సి ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో అందజేస్తాము దానిలో ఏ.పి.టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా పలు ప్రాంతాలు పరిశీలించి మంత్రి వర్యులు అమర్నాధ్ కి తెలపడమైనది డిసెంబర్ 21 వ తారీఖు నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా జి.వి.యమ్.సి పరిధిలో డబ్బంద లో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో కలిసి పరిశీలిన. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తము మీద అక్టోబర్ మరియు డిసెంబర్ నెలాఖరు 2022 నాటికి వివిధ కార్పొరేషన్ల మునిసిపాలిటీ లలో సుమారుగా 1.50 లక్షల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబందించి చేయబోతున్నటువంటి ముందస్తు కార్యాచరణను గురుంచి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో చర్చించడం జరిగింది.తదుపరి చైర్మన్ కి డిసెంబర్ నెలాఖరునాటికి దబ్బంద లో 1920 గృహాలను మరియు అనకాపల్లి సత్యనారాయణపురం లో 2000 గృహాలు వెరసి 4000లబ్ధిదారులకు ప్రారంభోత్సవమునకు అందించే దిశగా నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తగు కార్యాచరణ చేస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలియజేయడం జరిగింది. అప్రోచ్ రోడ్ విషయముపై పలు సందేహములను సూపరెంటెండింగ్ ఇంజనీర్ మరియు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వారు చైర్మెన్ తో కూలంకషంగా చర్చించడం జరిగింది. కార్యక్రమంలో దబ్బందలో నిర్మాణం జరుగుతున్నటువంటి ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతినీ సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఏజేన్సీ సిబ్బందికి ఆదేశించడమైనది.వర్యావరణం పరిరక్షణలో భాగముగా బయో ఫెన్సింగ్ విధానములో టిడ్కోగృహ సముదాయలలో మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొనడం జరిగింది, తదుపరి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించడం జరిగింది. విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో యూ.సి.డి డిపార్ట్మెంట్ అధికారులు టిడ్కో అధికారులు కలిసి సమన్వ యముతో పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ.నరసింహ మూర్తి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ .డి.సుధాకర్,సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన కలెక్టర్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాఠశాల సందర్శనకు వెళ్లారు... మధ్యాహ్న భోజనం పరిశీలించారు... ఆహార నాణ్యత తనిఖీ చేయాలని నిర్ణయించారు... వెంటనే విద్యార్థులతో పాటు తను ఒక పళ్ళెంలో ఆహారాన్ని తీసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆహార నాణ్యత, విద్యాబోధన వివరాలు తెలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధ వారం సాలూరు మండలంలో పర్యటించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ కేంద్రం, ఇళ్ళ నిర్మాణాలు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సాలూరులో మునిసిపల్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులు పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తుండటంతో అటుగా అడుగులు వేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి చక్కని విద్యను అభ్యసించాలని సూచించారు. ఇష్టంతో చదవాలని అన్నారు. నాడు నేడు క్రింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో రూ.111 కోట్లతో పనులు చేపట్టామని ఆయన చెప్పారు. రెండవ విడతలో ఇతర పెద్ద జిల్లాల కంటే ఎక్కువగా రూ.152 కోట్లతో పనులు మంజూరు చేసామని ఆయన పేర్కొన్నారు.

**పంచాంగం**

గురువారం 13-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : చవితి రా. 03.12
నక్షత్రం : కృత్తిక సా. 06.46
వర్జ్యం : ఉ. 06.00 ల 07.42



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం విశాఖ నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## 21 నుండి ఫ్యామిలీ డాక్టర్ విధానం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఫ్యామిలీ డాక్టర్ విధానం ఈ నెల 21 నుండి ప్రారంభం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. జగన్నాథరావు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం పై ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సిడిపిఒ లకు పార్వతీపురంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 21 వ తారీఖు నుండి ఈ విధానం ప్రారంభమవుతుందని పి హెచ్ సి డాక్టర్ , ఆ పరిధిలో ఉన్న ఎమ్.ఎల్ హెచ్ పి (సి హెచ్ ఒ) , సచివాలయం ఎ ఎన్ ఎమ్ బృందంలో ఉంటారని చెప్పారు. వై ఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఉదయం ఒ పి నిర్వహిస్తారని, తదుపరి కదలలేని స్థితిలో వున్న రోగుల గృహ సందర్శన చేస్తారని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ను కూడా ఈ బృందం సందర్శిస్తుందని ఆయన వివరించారు. ముఖ్యంగా గర్భిణిలకు , శిశువులకు పూర్తి స్థాయిలో అవసరమైన ఆరోగ్య తనిఖీలు చేసి క్షేత్ర స్థాయిలో వారికి అందిస్తున్న వైద్యసేవలను, వాటి నమోదు వివరాలను పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్ సి డి - సి డి సర్వే లో గుర్తించిన వారికి అవసరమైన చికిత్స ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ కె జిల్లా సమన్వయ అధికారి ధవళ భాస్కరరావు , డి ఐ ఒ టి.జగన్మోహన్ పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# వి-శాఖ సమాచారమ్

గురువారం 13-10-2022


## ఆసుపత్రులలో అక్రమ వసూళ్లు

నల్లధనం సంపాదించే మార్గాలకు స్వస్తి పలకాలి. డాక్టర్ ప్రదీప్ అగర్వాల్ నాకు ఒక సందేశం పంపించారు.

"నిజాయితీగల వైద్యులందరినీ నేను అభినందిస్తున్నాను. డాక్టర్ ప్రదీప్ అగర్వాల్ లేఖ ప్రకారం., గుండెపోటు వచ్చిందని వైద్యులు అంటున్నారు. స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్ ఇవ్వండి ... 9,000 /- రూ ... ఇంజెక్షన్ అసలు ధర రూ. 700 / - నుండి 900/-! కానీ ఎంఆర్‌పి రూ. 9,000/-! టైఫాయిడ్ వచ్చింది.

వైద్యులు 14 మోనోసోఫ్ రాశారు. హోల్‌సేల్ ధర రూ.25/-. హాస్పిటల్ కెమిస్ట్ రూ.53/- బిల్ వేశాడు.

కిడ్నీ ఫెయిల్యూర్ .., మూడు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలి. మోడ్‌టరే డయాలసిస్ ఇంజెక్షన్ - రూ. 1800 హోల్‌సేల్ మార్కెట్ నుండి తీసుకోవాలని మీరు అనుకుంటూరు! కానీ ఇండియా మొత్తం వెతికినా మీకు ఎక్కడా దొరకదు... ఎందుకు? కంపెనీ వైద్యులకు మాత్రమే సరఫరా చేస్తుంది.

ఇంజెక్షన్ అసలు ధర 500/- అయితే వైద్యులు వారి ఆసుపత్రిలో రూ. 1,800 /- వసూలు చేస్తారు...

డాక్టర్ రాసిన యాంటీబయాటిక్ మందులు జెనరిక్ ఉపయోగించరు. ప్రిస్క్రిప్షన్ ప్రకారం హాస్పిటల్ మెడికల్ షాపుల్లో మాత్రమే తీసుకోవాలి అంటారు... రూ. కి, హోల్‌సేల్‌కి సుమారు మూడు రెట్లు తేడా ఉంటుంది.

మార్కెట్‌లో అల్ట్రాసౌండ్ పరీక్ష ధర రూ. 750/. ట్రస్ట్ ఫార్మసీ రూ. 240 / కి చేస్తాడు. అంటే డాక్టర్స్ కమీషన్ 300 / అన్నమాట.

ఎంఆర్ఐపై డాక్టర్ కమిషన్ రూ. 2,000 / నుండి 3,000 / భారతదేశంలో డాక్టర్లు, ఆసుపత్రుల విపరీత మైన భయంకరమైన దోపిడీ జరుగుతోంది! ఔషధ కంపెనీల లాబీ దేశాన్ని నియంత్రించేంత బలంగా ఉంది! అందులో డాక్టర్లు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాయి...!! పెద్ద ప్రశ్న ఏమిటంటే... మీడియా పగలు రాత్రి ఏం చూపిస్తుంది? గోతిలో పడిన యువరాజు, .., డ్రైవర్ లేని కారు, రాకీ సావంత్, బిగ్ బాస్, అత్తగారు, క్రైమ్ రిపోర్ట్, క్రికెటర్ గర్ల్ ఫ్రెండ్ ఇలా అందరూ కనిపిస్తారు కానీ... డాక్టర్లు, మందుల కంపెనీలు, హాస్పిటల్ ఫార్మాస్యూటికల్స్ దోపిడీని ఎందుకు చూపవు? సమాజానికి మీడియా సాయం చేయకపోతే ఎవరు చేస్తారు? మెడికల్ లాబీ క్రూరత్వాన్ని ఎలా నిరోధించాలి? మీడియా ఎందుకు మౌనంగా ఉంది?

ఆటోరిక్షా డ్రైవర్ రూ.20కి మించి అడిగితే గగ్గోలు పెడతా రే.

వైద్యుల నిలువు దోపిడి పై ఎందుకు స్పందించరు. ?

## శ్రీమద్ వీర హనుమాన్ నవరత్న మాలిక

1. జయతే యుద్ధంతుర, దైత్య మత్తేభ, మధనోత్సుకః
అవక్ర విక్రమ, శ్రీమాన్, కేసరీ ప్రియనందనః
2. కోపాటోపాతి, రూక్ష, ప్రచల, దరుణ, దృక్కోణ
జ్వాజ్వల్యమాన, జ్వాలా మాలాతివేల, జ్వలిత, విమత
నిర్వక్ర, మైక్రాం తథావహ, రింఖ ద్ధుం కారమాత్ర
క్షుభిత, రిపుచమూ, దుర్ధమ, స్థైర్య, ధైర్య, స్ఫూర్జ
దుర్వార్యవీర్య స్తుత, పవనసుతో నస్తుపాయాదపాయాత్.
3. ఉద్యత్ ఖద్యోత బింబజ్యుతి విభవ సముజ్యోత
మాన ప్రతాప స్ఫూర్తి స్ఫీతా వలేప క్లిశిత
పిశిత భుగ్ఘోర దర్వాంధకారః వీర క్ష్వేళారవ
ద్రాగ్గళ దఖిల కులక్ష్మాధ్ర విస్ఫారకుటో
నింద్యా నీబింద్యాదవంధ్య, ప్రభవ కపివిభుర్
దోషినో ద్వేషినోనః
4. వీరానేకప్రతీతం దశ వదనసుతం. వీక్ష్యనిర్లక్ష్య
ఋుధ్యారక్షో హర్యక్ష మక్షం. జ్వల దనల కణస్ఫార
ఘోరావలోకైత. ముష్ట్యా నిష్పిష్య నీత్వా
శమన నిగమ, ముచ్చంద, ముచ్చైర గర్జజ్యు
వ్యాక్ర వ్యాకృతాంలో, నతహిత, వరద
సోయ మస్మాన్ హరీశః
5. శుం భద్దో స్థంభఘాత ప్రతిహత విమతోన్మత్త
నక్తంచరా, సృగ్‌సిక్తో, ద్రిక్తస్వరూప, స్ఫుడి
వికట, రుచిచ్ఛన్న లోకావలోకః
జాగ్రతతేజో మహోగ్రజ్వలన సముషిత రాతి
సేనాసముద్రో మన్యోహన్యాదిదైన్యం
సుమహిత మహిమాన స్సదాకేశనాసః
6. ఘోరా కూపార పారోత్ ప్లవనకృత, నిజోత్‌పాత
వేగప్రభూత, ప్రోద్యద్వాత చ్ఛటా ఝాత్‌కరణ
ముఖరిత గ్రావ దావ్యద్ధరీతః
దోర్దండా స్ఫాలనోద్య జ్జవరవ బధిరీభూత
దిగ్గంతి కరణ, శ్రీ ధైర్య, ఔదార్య ధుర్యో, జమభయ
మయం నస్తు కుర్యాత్ కపీంద్రః
7. ఆ భీలోద్వేల వాలజ్వల దురుదహన జ్వాలికా మాలికా నిర్ధగ్ధా
నాతంక లంకాగృహ నిహవర్ధనాల్వ జల్వాకితాశః
జాగ్రన్ ముష్టి ప్రహార చ్ఛలగళిత దశగ్రీవ ఘోరార్ధ జీవో
హత్వాస్ మద్ వారం ప్లవగకులపతిః పాతస
శ్శార్విభూతః
8. స్వాంఘ్ర్యు తిక్షప్త క్షమాభృత్ పతన విదళితోర్
వబ్ధిగర్భ ప్రవీక్ష వ్యాళాదాన త్వరా వ్యుత్పతితత పత
కరాద్ వర్ణితో దర్ణభావః
ఛక్షు నిష్క్రామరం హశ్చటుల రదపటాత్కార భిన్నాం
వక్షారక్ష శిక్షాతిదక్ష శమయతు విపదం
వాయుపుత్రః పవిత్రః
9. సాహంకార అట్టహాస స్ఫురిత విచలితా జాండకాండాతి
ఘోర్ణద్ వారణ్యాం భూత్‌గతోద్యద్ భీమధృధ్వస్త
రక్షస్తమ వితతియత స్వర్గని శ్రేణీ వర్గ స్వారాజస్తుత్య
తేజోస్సమవతు జగతీం కోమదో మదూతః
సౌమిత్రీ ప్రాణదాతా సమదను తనూజాభ్య మత్ర్యే జేతా
సీతానాధాభి జాతస్తుత పదసర సీజాత సేవాతిపూతః
లాంగులాఘాత భీత ప్రచవిత భచరః
కందు కీభూత శైల శ్రీమాన్ ధీమాన్ హనుమాన్ విది
శతు ధృతమాన్ సుయం సద్ధియం నః
ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతి శ్శాంతి శ్శాంతి



## పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రు నిగా 2023 నియోజకవర్గం అభ్యర్థిగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థిని డాక్టర్ కె. రమ ప్రభ ని గెలిపించాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేడు స్టీల్ సిఐటియు అధ్వ ర్యంలో ప్రధాన పరిపాలన భవనం లో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా స్టీల్ సిఎండి అతుల్ భట్ మరియు ఉన్నతా ధికారులను వారి కార్యాలయాల్లో కలిసి ఓటు నమోదు కార్యక్రమం ప్రాధాన్యతను వారికి వివరించారు. అనంతరం ఉక్కు నగరం స్టీల్ సిఐటియు కార్యాలయంలో స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధు లు సమావేశమై మద్దతు తెలియజేశారు.

ఈ సమావేశంలో పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కె రమాప్రభ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కే తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆమె అన్నారు. మీ అందరి మద్దతుతో ఎమ్మెల్సీగా ఎన్నికైన మరుక్షణం ఈ పోరాటానికి పూర్తి మద్దతును అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జె. అయోధ్యరామ్, వైటి దాస్, స్టీల్ హెచ్ ఎం ఎస్ నాయకులు దొమ్మేటి అప్పారావు, వి ఎస్ ఇ యు పాడి త్రినాథ్, ఏ ఐ సి టి యు సిహెచ్ సన్యాసిరావు, యూజ్ పరంధామయ్య, స్టీల్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధి బి తౌడన్న పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ ఏఐటియుసి జె రామకృష్ణ, రాజబాబు, తాంత్ర కనకరాజు, వి ఎస్ ఇ యు నాయకులు రామ్ కుమార్, ఐద్వా నాయకురాలు కె వేణు, సుశీల, స్టీల్ సిఐటియు నాయకులు యు రామస్వామి,పి శ్రీనివాసరాజు, గంగాధర్, కె వి సత్యనారా యణ, బి ఎస్ మధుసూదన్, కె సత్యనారా యణ, కె సుబ్బారావు, దత్తాత్రేయ రాజు, ప్రచార కార్యదర్శి వి ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## జన విశ్వాసం ద్వారా కొలువుదీరిన ప్రభుత్వం మాది

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల కు అతీతంగా పరిపాలన అందించడమే సీఎం జగన్‌ఆశయమనిమంత్రిబూడిముత్యాలనాయు డు అన్నారు. దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిడ్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు పాల్గొని ప్రజలకు అందుతున్న పధకాలను . గ్రామా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడు - నేడు పనుల ప్రారంభోత్సవం మొదటి దశలో భాగంగా బేతపూడిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి 48 23 లక్షల రూపాయలు నిధులతో అదనపు తరగతి గదుల భవనానికి భూమిపూజ చేసారు. పనుల విషయం లో ఎటువంటి రాజీ పడకూడదని , సీఎం జగన్ మార్క్ కనిపించేలా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో 23. 50 లక్షల రూపాయలతో నిర్మించిన మండలపరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మంత్రి సరదాగా గడిపి , విద్యార్థినులు జగన్ పై పాడిన పాటను ఆస్వాదించారు .ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కర్రి సత్యం మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఉర్రోకుల గంగా భవాని అప్పారావు, చింతల బుల్లి లక్ష్మి వెంకట రమణ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు , పార్టీ అధ్యక్షులు బూరె బాబు రావు, ఎమ్మార్వో, ఎంపిడిఓ, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,**

**(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)**

**రి.నెం. ABC-CS/006/2015**

**H.O:ABC-CS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawaada-521225, Ph : 0866-6650307**

**B.O : ABC-CS, FLAT NO. F1, HSR Enclave, opp : Andhra Bank, Akkayyapalem, Visakhapatnam-530016, Ph : 08912561655**

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజుల లోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్టు విత్ ఎకనాలడ్జిమెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసిందిగా కోరుచున్నాము.

| S.I. no. | Applicant Name & Present Residence Address | Description of the Property |
|---|---|---|
| 1. | Sri Bukkapatnam Srinivas, GL No. 82608. S/o Sri Bukkapatnam R Ramanujachari Mobile : 8885148899 | The Property an extent of an undivided and un specified share of 33 sq. yards out of 886.66sq. yards of site in T.S.No: 45/1,2 & 46/2, Plot No.104, Constructed an apartment in the entire "A" schedule property under the name and style of **"EMPIRE PLAZA"**, First floor, Flat No: 205, Door No: 39-08-55/10, Revnue Ward No. 38, Assement No : 1086233644, Murali Nagar, HP Gas gowdan Road, Madhavadhara, GVMC Limits, Visakhapatnam- 07. Value Rs. 44.00 Lakhs. |
| 2. | Smt. Vemaraju Naaga Rama Kumari, GL No. 84340 w/o. Sri Vemaraju Nageswara Rao # 1.E 49-35-58/13, Keerthana Enclave, NGGO Colony, opp. Narayana School, Akkayyapalem, Visakhapatna. Mobile : 9885623768 | The Property an extent of an undivided and un specified share of 37 sq. yards out of 289 sq. yards of site in T.S.No: 193, Plot No.60, L.P. No. 05/87 Constructed an apartment in the entire "A" schedule property under the name and style of **"SRI SAI SRINIVASA NILAYAM"**, First floor, Flat No: FF-1, Door No: 06-152/6, Revnue Ward No. 04, Assement No : 1086020353, MSR Nagar Lay Out, Shipyard Lay Out, BKP, Madhurawada, GVMC Limits, Visakhapatnam-41. Value Rs. 28.00 Lakhs. |
| 3. | Sri Veluri Venkata Ramana, GL No. 62284 s/o. Sri Veluri Venkata Narasimham Mobile : 9848147838 | The Property an extent of an undivided and un specified share of 31 sq. yards out of 389 sq. yards of site in T.S.No: 139/1, 141/1, 143/2 & 156/1, Plot No.124, L.P. No. 108/75 Constructed Group House in the entire "A" schedule property under the name and style of **"GOUTHAM RESIDENCY"**, Assement No : 1086069917, Post Office Street, Visalakshi Nagar, GVMC Limits, Visakhapatnam- 43. Value Rs. 34.00 Lakhs. |

**Visakhapatnam**
**12.10.2022**

**Branch Manager (I/C)**
**P.JAYAVANI**
**Mobile : 95508 18346**


## జగనన్న ఇళ్ల స్థలాలలో జరిగిన అవినీతిపై సిఐడి చే విచారణ జరిపించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ల్యాండ్ పూలింగ్ పేరిట వైకాపా నాయకులు పేద ఎస్సీ ఎస్టీ బీసీ రైతులను వేధిస్తున్నారని అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.ల్యాండ్ పూలింగ్ లో బాధిత రైతులకు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలంలో జగనన్న కాలనిలలో జరుగుతున్న అవినీతిపై సిఐడి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గవరపాలెంలోని పార్టీ కార్యాలయంలో వారు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.స్థలాలను కేటాయించే వరకు ఏడాదికి 30వేల రూపాయల పంట నష్టం ఇవ్వాలని కోరారు.నవరత్నాలు కేవలం వైకాపా నాయకుల కోసమే పెట్టారని ఆరోపించారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినా నేటివరకు దానిపై స్పందన లేదని అన్నారు. వెంటనే రైతులకు ప్లాట్లను కేటాయించక పోతే రైతులు ఇచ్చిన భూములలో తిరిగి సాగులోకి వెళ్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ తలారి కాశీ నాయుడు,పార్టీ నాయకులు అక్కిరెడ్డి రమణ బాబు, మాజీ ఎంపీటీసీ రేబాక ప్రసాద్, కరణం రమణ,కరణం పవన్ కుమార్, రాకోటి చిన అప్పారావు, కాశీ వరహాలు,మింది రాము, శలపరెడ్డి శ్రీను, ఆకుల పైడిరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆగనంపూడి ఏరియా ఆసుపత్రిలో నిండు గర్భిణీలకు రాత్రిపూట వైద్యం అందించలేం




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీల ఆవేదన అంతా.. ఇంతా.. కాదు . ప్రసవానికి వచ్చే మహిళలను వైద్యులు గాని వైద్య సిబ్బంది గాని కనీసం గా పట్టించుకోకపోవడంతో ప్రసవ సమయంలో నరకయాతన అనుభవిస్తున్నారు .దీనికి ఇటీవలే జరిగిన మరో సంఘటన ఉదాహరణగా నిలుస్తోంది. కనితి రోడ్డుకు చెందిన డి హేమలత అనే గర్భిణీ ఈనెల 10వ తేదీ అర్ధరాత్రి నొప్పులు రావడంతో హుటాహుటిన అగనంపూడి ఆసుపత్రికి చేరుకున్నారు . ఆమె భర్త సాధారణ ప్రైవేటు ఉద్యోగి . భార్యను అర్ధరాత్రి సమయంలో అగనంపూడి ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు ఎన్నో అవస్థలు పడ్డారు. అర్ధరాత్రి రెండు గంటల సమయానికి ఆసుపత్రికి చేరుకున్నారు . ఆ సమయంలో మెరుగైన వైద్య సదుపాయం అందించే వారు లేకపోవడంతో హేమలతతో పాటు భర్త , ఆమె తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందారు. దీనికి తోడు సాధారణ ప్రసవం జరగదని సిబ్బంది చెప్పడంతో ఆందోళన ఎక్కువ అయింది. చివరకు తామేమి చేయలేమని కేజీహెచ్ కు వెళ్లిపోవాలని వైద్య సిబ్బంది సూచించడంతో తెల్లవారు 4:30 నిమిషాల సమయంలో మళ్లీ కేజీహెచ్ కు పరుగులు తీశా రు. సాయంత్రం 3:20 నిమిషాలకు ఆడపిల్లకు ఆ తల్లి జన్మనిచ్చింది. ఎటువంటి ఇబ్బంది లేదు .సాధారణ ప్రసవం జరిగింది . కానీ సాధారణ ప్రసవం జరగదని ఆందోళన పెట్టడంతో పాటు వైద్య సేవలు అందించలేని అగనంపూడి ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఏమనాలి? ఇది ఒక్క హేమలతకు ఎదురైన సమస్య కాదు ఆ కుటుంబం పడ్డ ఇబ్బందే కాదు. ఇటువంటివి రోజు ఎన్నో... మరెన్నో . ఎంతోమంది నిర్వాసిత గ్రామాల నుంచి పారిశ్రామిక వాడ ప్రాంతం నుంచి అటు లంకెలపాలెం ఫార్మాసిటీ నుంచి ఈ ఆసుపత్రికి వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యుల కొరత సిబ్బంది నిర్లక్ష్యం వెరసి రోగులపాలిటీ శాపం గా మారింది. ఇటువంటి వాటిపై డీ. యం. అండ్ హెచ్ ఓ. పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న వైద్య శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అంటు బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# అర్థరైటిస్ ఉంటే వ్యాయామం చేయవచ్చా..?



ప్రపంచవ్యాప్తంగా చాలా మంది అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. కానీ చాలా తక్కువ మందికి మాత్రమే దీని గురించి తెలుసు. అర్థరైటిస్ అంటే.. కీళ నొప్పి. ఈ రోజు (అక్టోబర్ 12న) ప్రపంప అర్థరైటిస్ డేని జరుపుకుంటారు. ఈ సమస్య గురించి అవగాహన కల్పించడం కోసం దీనిని నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్ల దగ్గర నొప్పి, వాపు, అవి గట్టిగా (స్టిఫ్‌గా) మారడాన్ని, ఆయా కీళ్లలో కదలికలు తగ్గడాన్ని 'అర్థరైటిస్'గా చెప్పవచ్చు. ఈ సమస్యల తీవ్రత సాధారణంగా ఉదయం పూట ఎక్కువగా ఉంటుంది. దీన్ని మొదట్లో గుర్తిస్తే.. అదుపులో ఉంచుకోవడం సాధ్యం. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా శరీర వైకల్యాలు రావచ్చు. మన దేశంలో 180 మిలియన్లకు పైగా అర్థరైటిస్ కేసులు ఉన్నాయి. డయాబెటిస్, ఎయిడ్స్, క్యాన్సర్ సహా ఇతర వ్యాధుల కంటే అర్థరైటిస్ సమస్య తీవ్రంగా ఉందనే చెప్పుకోవాలి. అర్థరైటిస్ సమస్య ఇంత ఎక్కువగా ఉన్నా.. ప్రజలలో దీనిపై ఎన్నో అపోహలు ఉన్నాయి. ఢిల్లీలోని సీతారాం భారతియా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హెూలీ ఫ్యామిలీ హస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ %ఃడ% సర్జన్ డాక్టర్ బీరెన్ నాదకర్ణి అర్థరైటిస్ సమస్య గురించి మనకు వివరించారు.

**అర్థరైటిస్ ఎన్ని రకాలు..** అర్థరైటిస్ ఎముకలు, వాటి కణజాలాలకు సంబంధించిన సమస్య. అర్థరైటిస్‌లో 100కు పైగా రకాలు ఉన్నాయి. అయితే ఇందులో ఆస్టియో అర్థరైటిస్, రుమటాయిడ్ అర్థరైటిస్, యాంకైలోజింగ్ స్పాండైల్ అర్థరైటిస్, గౌట్, జువెనైల్ ఇడియోఫథిక్ అర్థరైటిస్ (పిల్లల్లో వచ్చే అర్థరైటిస్), లూపస్, సోరియాటిక్ అర్థరైటిస్ వంటివి కొన్ని.

**అర్థరైటిస్ ఎందుకు వస్తుంది..** అర్థరైటిస్‌లో ప్రధానంగా ఆస్టియో ఆర్థ్రయిటిస్, రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ అని రెండు రకాలు ఉంటాయి. వృద్ధాప్యంలో మోకాలు, తుంటి కీళ్లు అరగటం వల్ల ఆస్టియో ఆర్థ్రయిటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్‌లో రోగనిరోధకశక్తి ఎదురు తిరగడంవల్ల కీళ్ల దగ్గరున్న కణాలన్నీ ఇన్‌ఫ్లమేషన్‌కి గురై వాచిపోతాయి. చేతులూ వేళ్లూ మణికట్టూ కాళ్లూ... ఇలా కీళ్ల భాగాలతోపాటు శరీరంలోని ఇతర కణజాలాలూ కండరాలమీదా దీని ప్రభా వం ఉంటుంది. దాంతో పిత్తాశయం, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు రక్తహీనత, లో బీ1, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇన్ఫెక్షన్ల కారణంగా సోరియాటిక్, సెప్టిక్, థంబ్... వంటి ఇతరత్రా ఆర్థ్రయిటిస్ వ్యాధులూ వస్తుంటాయి. వంశపారంపర్యంగా గానీ, ఆటలు ఆడేటప్పుడు తగిలిన గాయాలవల్లో, ఊబకాయం కారణంగా కీళ్లమీద బరువు ఎక్కువ పడటం, పోషకాహార లోపం, శారీరక శ్రమ, కాల్షియంలోపం, నిద్రలేమి, జీవక్రియాలోపాలు, ఒత్తిడి, డిప్రెషన్...ఇలా అనేక కారణాల వల్ల ఆర్థ్రయిటిస్ సమస్యలు వస్తుంటాయి.

**లక్షణాలు..** అర్థరైటిస్ లక్షణాలు అందరిలోనూ ఒకేలా ఉండవు. మొదటిదశలో ఆకలి తగ్గడం, జ్వరం, బాగా నీరసించిపోవడం, బరువు తగ్గడం వంటివి కనిపిస్తాయి. చేతులు, కాళ్లలోని కీళ్లలో నొప్పులు, వాపులు ఉంటాయి. కీళ్లు ఎర్రగా కమిలినట్లుగా ఉండి, విపరీతమైన నొప్పివస్తాయి. ప్రత్యేకించి ఉదయం పూట నొప్పి ఉంటుంది.

**వృద్ధులకే వస్తుందా..?** అర్థరైటిస్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది వృద్ధులలో ఎక్కువగా కనిపిస్తుంది. కాని ఇది పిల్లలలో, యువకులనూ ప్రభావితం చేస్తుంది. పిల్లలలో జువైనల్ ఇడియోపతిక్ ఆర్థ్రయిటిస్ వస్తుంది. ఇది 16 ఏళ్ల కన్నా చిన్నవారిలోనే వస్తుంటుంది. ఎక్కువగా 2-4 ఏళ్ల వయసులో కనిపిస్తుంటుంది. ఇది కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తుంది.

**కీళ్ల నొప్పులన్నీ.. అర్థరైటిస్ కారణంగానేనా..?** స్నాయువు, కాపు తిత్తుల వాపు,ఇతర మృదు కణజాల గాయాలతో సహా అనేక వ్యాధులు కీళ్ల నొప్పులకు కారణమవుతాయి అర్థరైటిస్ మాదిరిగానే నొప్పి వస్తాయి. మీకు ఏ రకమైన నొప్పివస్తుందో.. సరిగ్గా నిర్ధరించుకోండి.

**కీళ్లనొప్పులు వాటికవే తగ్గుతాయా..?** అర్థరైటిస్‌ను మొదట్లోనే గుర్తించి, చికిత్స తీసుకుంటే మంచిదని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అంటున్నారు. రుమటాయిడ్ అర్థరైటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే కారణంగా గుండె, రక్తనాళాలు, మెదడు, చర్మం, కళ్లు, ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే.. దీర్ఘకాలిక ప్రభావాలను నివారించవచ్చు.

**అర్థరైటిస్ ఉంటే వ్యాయామం చేయవచ్చా..?** అర్థరైటిస్ ఉన్నవారు వ్యాయామం చేవచ్చని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అన్నారు. వ్యాయమం వాపు, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కదలికలను, కీళ్ల బలాన్ని, ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది. మీకు శారీరక శ్రమ లేకపోతే.. లక్షణాలు అధ్వాన్నంగా మారే అవకాశం ఉంది. ఏ వ్యాయామం చేసినా.. మీ లిమిట్ తెలుసుకోవడం మంచిది. ట్రైనర్ పర్యవేక్షణలో వ్యాయామం చేయండి.

**హీట్ ప్యాడ్‌తో నొప్పి తగ్గుతుందా..?** కూల్, హీట్ ప్యాడ్‌లు రెండూ కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం ఇస్తాయి. కూల్ ప్యాట్ కీళ్ల వాపు, నొప్పిని తగ్గిస్తుంది. మీకు కీళ్లు నొప్పిగా ఉన్నప్పుడు, వ్యాయామం చేసే ముందు హీట్ ప్యాట్ పెట్టుకుంటే రిలీఫ్‌గా ఉంటుంది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** మన లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పులు చేసుకున్నా.. అర్థరైటిస్ లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అన్నారు. రోజూ వ్యాయామం చేస్తూ, పోషకాహారం తీసుకుంటే మంచిదని అన్నారు.

# ఈ 5 స్టెప్పులతో ముఖం మెరుస్తుంది

కనీసం నెలకు ఒకసారైనా ఫేషియల్ మీ ముఖానికి మెరుపును అందించడానికి గొప్ప మార్గం. తమ ముఖ సౌందర్యాన్ని కాపాడుకోవడంలో శ్రద్ధ వహించే వారికి ఫ్రూట్ ఫేషియల్ అంటే చాలా ఇష్టం. బెర్రీస్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు అద్భుతమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ చర్మానికి అద్భుతాలు చేస్తుంది. మీ ముఖాన్ని కాంతివంతం చేయడానికి వివిధ రకాల పండ్లను ఉపయోగించవచ్చు.

చాలా మంది బ్యూటీ పార్లర్‌కు బ్యూటీ ట్రీట్‌మెంట్ కోసం వెళ్తుంటారు. అయితే ఇంట్లోనే మీ ముఖం కోసం కొన్ని పనులు సులభంగా చేసుకోవచ్చు. మీరు ఇప్పుడు ఒక్క పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఫ్రూట్ ఫేషియల్‌ను సిద్ధం చేసుకోవచ్చు. దాని కోసం ఇక్కడ కొన్ని సాధారణ దశలు ఉన్నాయి. సెలబ్రిటీ ట్రెండ్‌ను అనుసరించి, మీరు ఇంట్లోనే కొన్ని ఫ్రూట్ ఫేషియల్‌లను ప్రయత్నించవచ్చు. మీ చర్మాన్ని ఆరోగ్యంగా మరియు మెరిసేలా చేయడానికి ఇంట్లోనే ఫ్రూట్ ఫేషియల్ చేయడానికి దశల వారీ మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

ముఖానికి ఫ్రూట్ ప్యాక్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లు మీ చర్మానికి ఆక్సీకరణ నష్టం జరగకుండా కాపాడతాయి. అలాగే విటమిన్ ఎ పుష్కలంగా ఉండే పండ్లను తినడం వల్ల మొటిమలను తగ్గించుకోవచ్చు. బొప్పాయి, పుచ్చకాయ మరియు నిమ్మకాయ వంటి పండ్లలో ఉండే ఎంజైమ్‌లు శక్తి ఉత్పత్తులుగా పనిచేస్తాయి మరియు ముఖాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడతాయి. పండ్లలో తేమ పుష్కలంగా ఉంటుంది కాబట్టి అవి మీ చర్మానికి పోషణనిస్తాయి. పండ్లు మీ చర్మం యొక్క స్థితిస్థాపకతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ఇది హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు అకాల ముడతలు మరియు చర్మం వృద్ధాప్యాన్ని తగ్గిస్తుంది.

ఫ్రూట్ ప్యాక్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు పండ్లు మీ చర్మంలోని మురికిని తొలగించడం ద్వారా చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచడంలో సహాయపడతాయి. ఫ్రూట్ ఫేషియల్స్ వాటి హైడ్రేటింగ్ లక్షణాలతో మీ చర్మానికి కొత్త జీవితాన్ని తిరిగి అందించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ మరియు అవకాడో చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి కొన్ని ఉత్తమమైన పండ్లు. నారింజ వంటి పండ్లు మొటిమలతో పోరాడటానికి గ్రేట్ గా సహాయ పడుతాయి మరి యు వాటిలో ఉండే విటమిన్ సి చర్మానికి పోషణనిస్తుంది. స్ట్రాబెర్రీలు మరియు కివీస్ వంటి పండ్లలో ఉండే యాంటీ-టానింగ్ ఏజెంట్లు సహజంగా అసమాన టాన్ లైన్లను వదిలించుకోవడానికి సహాయపడతాయి. నేచు రల్ ఫ్రూట్ ఫేషియల్స్ మీ చర్మాన్ని ప్రకాశవంతంగా మరియు శక్తివంతం చేయడానికి సహాయపడతాయి.



స్టెప్ 1 - పాలతో చర్మాన్ని శుభ్రపరచండి చర్మంపై పేరుకుపోయిన మురికిని తొలగించడానికి లోతైన శుభ్రతతో మీ చర్మాన్ని సిద్ధం చేయడం ద్వారా ప్రారంభించండి. మీరు మీ చర్మాన్ని శుభ్రపరచడానికి చల్లని, పచ్చి పాలను ఉపయోగించవచ్చు. ఇది రంధ్రాలను శుభ్రం చేయడానికి బాగా పనిచేస్తుంది. మీ ముఖాన్ని నీటితో కడిగిన తర్వాత, ఒక గిన్నె చల్లటి పాలను తీసుకుని, కాటన్ క్లాత్‌తో పాలను మీ ముఖం మరియు మెడపై అప్లై చేయండి. దీన్ని 10 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

స్టెప్ 2 - నిమ్మ తొక్కలతో ఎక్స్‌ఫోలియేట్ చేయండి చర్మంలోని మురికిని తొలగించిన తర్వాత మీరు చనిపోయిన చర్మ కణాలను కూడా తొలగించాలి. మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి మీకు స్క్రబ్ అవసరం. ఎండిన నిమ్మ తొక్కలను ఉపయోగించి మీరు సహజ స్క్రబ్‌ను తయారు చేసుకోవచ్చు. నిమ్మ తొక్కలను గ్రైండ్ చేసి, నీళ్ళు పోసి పేస్ట్ లా చేయాలి. ఈ పేస్ట్‌ను వృత్తాకార కదలికలో మీ కళ్ళ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని నివారించండి. సుమారు 5 నిమిషాల పాటు ఈ ప్రక్రియను కొనసాగించండి మరియు ఇది చనిపోయిన చర్మ కణాలను శాంతముగా తొలగించడానికి సహాయపడుతుంది. మీ ముఖాన్ని మళ్లీ నీటితో బాగా కడగాలి.

స్టెప్ 3 - ఆవిరి మరియు ఓపెన్ రంధ్రాలను చర్మ రంధ్రాలను తెరవడం ఖచ్చితంగా ఒక ముఖ్యమైన దశ. ఎందుకంటే కాలక్రమేణా అక్కడ మురికి తగిలి పెద్దదవుతుంది. ఫేషియల్ స్టీమర్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మ రంధ్రాలను తెరవవచ్చు. మీకు మీ స్వంత ఫేషియల్ స్టీమర్ లేకపోతే, మీరు ఒక గిన్నె నీటిని మరిగించి, దాని నుండి ఆవిరి పట్టవచ్చు. సుమారు 10 నిముషాల పాటు ఆవిరి పట్టి, ఆపై మందపాటి గుడ్డతో మీ ముఖాన్ని తుడవండి. ఇది బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

స్టెప్ 4 - ఫ్రూట్ ప్యాక్ చేయండి పండ్ల ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. అయితే, మీరు మీ చర్మాన్ని బట్టి ప్యాక్‌ని సిద్ధం చేసుకోవాలి. మీ చర్మం ఆధారంగా మీరు తయారు చేసుకోగల ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి. డ్రై స్కిన్ - మీకు పొడి చర్మం ఉంటే అరటిపండు మరియు తేనె కలిపి ప్యాక్ చేయండి. యాంటీ ఏజింగ్ - మీ చర్మం బిగుతుగా మరియు ముడతలు పడినట్లయితే, బొప్పాయి గుజ్జు మరియు తేనెతో ప్యాక్ చేయండి. జిడ్డుగల చర్మం - మీరు జిడ్డుగల మరియు మొటిమలకు గురయ్యే చర్మం కలిగి ఉంటే, బెర్రీలు మరియు నిమ్మరసంతో ప్యాక్ చేయండి. సాధారణ చర్మం ఉన్నవారు ఈ ప్యాక్‌లలో దేనినైనా ఉపయోగించవచ్చు.

స్టెప్ 5 - ఫ్రూట్ ప్యాక్‌ని అప్లై చేయండి మీ చర్మ రకాన్ని బట్టి ప్యాక్‌ను తయారు చేసిన తర్వాత, మీ ముఖం మరియు మెడపై సున్నితంగా అప్లై చేయండి. మీ వేళ్లతో ముఖాన్ని మసాజ్ చేయండి. లైట్ ప్రెజర్ అప్లై చేసి పైకి మసాజ్ చేయండి. మీ ముఖాన్ని 5 నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత, ఈ ప్యాక్‌ను మరో 10 నిమిషాలు ఉంచండి. మరింత రిఫ్రెష్ ప్రభావం కోసం మీరు మీ కళ్ళను గులకరాళ్ళతో కప్పుకోవచ్చు. చివరగా మీ ముఖాన్ని నీటితో శుభ్రంగా కడుక్కోండి మరియు మీ చర్మంపై తక్షణ మెరుపు కనిపిస్తుంది. ఉత్తమ ఫలితాల కోసం నెలకు ఒకసారి లేదా 15 రోజులకు ఒకసారి ఫ్రూట్ ఫేషియల్ చేయండి.

# ఈ ఆకు వేసి అన్నం వండితే బిర్యానీలా ఉంటుందట



సాధారణంగా పులావ్, బిర్యానీ చేసేటప్పుడు కొన్ని ఎక్స్‌ట్రా మసాలాలు యాడ్ చేస్తాం. కొన్ని బిర్యానీ మసాలాలని అన్నంలో వేస్తాం. ఇవి మామూలు అన్నానికి మరింత రుచిని తీసుకొస్తాయి. అవన్నీ ప్రతిసారి వేయలేం కానీ, బిర్యానీ ఆకు అయితే వేయొచ్చుగా. అవును బిర్యానీ ఆకు అన్నం ఉడికేటప్పుడు వేసి చూడండి. మామూలు అన్నం కంటే రుచి అమాంతం పెరుగుతుంది. దీనిని వేయడం వల్ల రుచి మాత్రమే కాదు. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇందులో బిర్యానీ ఆకులోని గొప్ప గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

సాధారణంగా బిర్యానీ ఆకులో విటమిన్ ఎ, బి6, విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచి జీవక్రియను మెరుగు చేస్తాయి. ఇందులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు, అలెర్జీలను తగ్గిస్తాయి. డిజిటల్ జర్నల్ వెబ్ ఎమ్‌డిలో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం, బిర్యానీ ఆకుల్లో స్టెఫిలోకాకస్ ఆరియస్, ఇ కోలి వంటి బ్యాక్టీరియాను దూరం చేసే గుణాలు ఉంటాయి. దీంతో ఎన్నో సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా, బిర్యానీ ఆకుల్లో అల్సర్, క్యాన్సర్‌కి కారణమయ్యే బ్యాక్టీరియా హెచ్‌పైలోరితో కూడా పోరాడే గుణాలు ఉన్నాయని తెలిపింది. అంతే కాదండోయ్ వీటిలో గుణాలు ఒత్తిడి, ఆందోళనను కూడా దూరం చేస్తాయి.

**ఎలా వేయాలి..** మనం అన్నం ఉడికించేటప్పుడు కుక్కర్ అయినా, గిన్నెలో అయినా బిర్యానీ ఆకులను వేయాలి. అన్నం ఉడికాక ఈ ఆకుని తీసేయొచ్చు. బిర్యానీ చేసేటప్పుడు మామూలుగా ఎలాగూ మసాలా వేసే టైమ్‌లోనే ఇది వేస్తాం కదా. ఈ ఆకు వేయడం వల్ల రుచి వస్తుంది. నార్మల్‌గా అన్నం వండేటప్పుడు క్వాంటిటీని బట్టి ఒకటి, రెండు వేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల ప్లేయిన్ రైస్ కూడా బిర్యానీ ఫ్లేవర్‌తో రుచి, వాసనతో నోరూరిస్తుంది.

# పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?



చైల్డ్ హుడ్ లుకేమియా: లుకేమియా (బ్లడ్ క్యాన్సర్) అనేది ప్రపంచవ్యాప్తంగా యుక్తవయస్కులు, పిల్లలలో సర్వసాధారణమైన క్యాన్సర్. ప్రారంభ రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స చాలా ముఖ్యం అయినప్పటికీ, పెద్దల కంటే పిల్లలు ప్రారంభ చికిత్సకు సానుకూలంగా స్పందిస్తారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అసలు ఈ బ్లడ్ క్యాన్సర్ అంటే ఏమిటి..? బ్లడ్ క్యాన్సర్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? అన్న అంశాలపై ఇంటర్నేషనల్ క్యాన్సర్ ఆర్గనైజేషన్ నిర్వచించిన అధ్యయన ప్రకారం.. లుకేమియా అనేది తెల్ల రక్త కణాలను ప్రభావితం చేసే క్యాన్సర్. మన శరీర రోగనిరోధక వ్యవస్థలో తెల్ల రక్తకణాలు ముఖ్యమైన భాగం. క్యాన్సర్ ఈ కణాలను ప్రభావితం చేసినప్పుడు, ఎముక మధ్యలో అసాధారణ తెల్ల కణాలు ఏర్పడతాయి. ఇది రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వెళ్లి ఆరోగ్యకరమైన కణాలను నాశనం చేస్తుంది. ఈ ఆరోగ్యకరమైన కణాలు క్షీణించినప్పుడు, ఇన్ఫెక్షన్, వ్యాధులు పెరుగుతాయి. శరీరం బలహీనపడుతుంది. పిల్లలు, యుక్తవయస్కులు అటువంటి అంటువ్యాధులతో పోరాడటానికి పెద్దల కంటే బలంగా స్పందిస్తారు. పిల్లలు, యువకుల శరీరాలు క్యాన్సర్ చికిత్సలకు మెరుగ్గా స్పందిస్తాయని గుర్తించారు.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్: ప్రమాద కారకాలు లుకేమియా కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన పిల్లలలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీనిని లి-ఫ్రొమెని సిండ్రోమ్ అంటారు. దీని అర్థం వంశపారంపర్య క్యాన్సర్ ప్రమాదం. ప్రభావితమైన జన్యువుల ఆధారంగా పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పిల్లవాడు ఇంతకు ముందు ఏదైనా రేడియేషన్ థెరపీకి గురైనట్లయితే, లేదా బెంజీన్ వంటి రసాయనాల అధిక వినియోగానికి గురైనట్లయితే, లుకేమియా అభివృద్ధి చెందే ప్రమాదం పెరుగుతుంది.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? చాలా మంది పిల్లలకు లుకేమియా అసాధారణ లక్షణాలు లేవు. ఇది రోగనిరోధక సంబంధిత వ్యాధి. రాజీపడిన రోగనిరోధక వ్యవస్థ కలిగిన ఎవరైనా అనుభవించే ప్రతిదీ లుకేమియా బాధితులలో కూడా కనిపిస్తుంది.

విపరీతమైన అలసట: పిల్లవాడు అన్ని సమయాలలో అలసిపోయినట్లు, ఇతర పిల్లలతో ఆడుతున్నప్పుడు అకస్మాత్తుగా అలసిపోయినట్లు అనిపిస్తే, ఇది రోగనిరోధక వ్యవస్థ సమస్యకు సంకేతం కావచ్చు. పిల్లవాడు ఏదైనా కఠినమైన పనులు చేయలేకపోవటం, ఎప్పుడు చూసిన బలహీనంగా ఉన్నట్లయితే వెంటనే దాన్ని తగిన వైద్య పరీక్షలు చేయించాలి.

రక్తస్రావం లేదా గాయాలు: పిల్లలకి తరచుగా గాయాలు ఉంటే, అవి త్వరగా నయమయ్యేలా లేదా నయం కావడానికి చాలా సమయం తీసుకుంటే టెస్టులు చేయించాలి. పిల్లలకి రక్తస్రావం ఉంటే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి.

ఇన్ఫెక్షన్ , జ్వరం: ఇన్ఫెక్షన్, జ్వరం అనేది పిల్లలు పెద్దలలో అన్ని రకాల క్యాన్సర్ల సాధారణ లక్షణం. పిల్లలకి నిరంతర జ్వరం ఉంటే, జ్వరం చాలా కాలం పాటు తగ్గకపోతే, వెంటనే ఆయా టెస్టులు చేయించాల్సి ఉంటుంది. మీకు తరచుగా ఇన్ఫెక్షన్లు మరియు జ్వరాలు ఉంటే, సాధారణ మందులతో సరిగ్గా తగ్గకపోయినా, తరచుగా వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది. వెంటనే పరీక్షలు చేయించుకోవాలి.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు: మీరు తరచుగా లేదా నిరంతర దగ్గు లేదా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి అంతర్లీన శ్వాసకోశ సమస్యలు లేకుండా ఉంటే జాగ్రత్తగా ఉండండి. లుకేమియాతో పోరాడుతున్న పిల్లలకి విలక్షణంగా లేని ఇతర లక్షణాలు ఉన్నాయి. వీటిలో చిగుళ్ల సమస్యలు, శరీరంపై దద్దుర్లు, వేగంగా బరువు తగ్గడం, శరీరంలోని ఏదైనా భాగంలో వాపు, కీళ్ల నొప్పులు, తిమ్మిర్లు, తలనొప్పి, నిరంతర వాంతులు ఉన్నాయి. మంచి జీవనశైలిని గడపడం, మీ పిల్లల కోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్లాన్ చేయడం ఈ రోజు ఏ తల్లిదండ్రులకైనా మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. ముఖ్యంగా కోవిడ్ అనంతర కాలంలో ఇవి మరీ తప్పనిసరి.

# మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఇలా చేయండి



ఉరుకులు పరుగుల జీవితంలో జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె రోగాలు వస్తుంటాయి. గుండె శరీరంలో అతి ముఖ్యమైన అంగం. అందుకే గుండెను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ఉంది. తెలిసో తెలియకో చేసే తప్పులు ఆ గుండెను అనారోగ్యానికి గురి చేస్తాయి.

రోజువారీ జీవితంలో చాలా సార్లు అనారోగ్యకరమైన పదార్థాలు తీసుకుంటుంటాం. ఇవి గుండె ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపిస్తుంటాయి. అందుకే ఇటు గుండెతో పాటు అటు శరీరంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా అధిక కేలరీలు, సోడియం ఉండే ఆహార పదార్థాల్ని దూరం పెట్టాలి. ఎందుకంటే ఇవి స్థూలకాయం, డయాబెటిస్, హృద్రోగం వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ వ్యాధుల్నించి దూరంగా ఉండాలంటే ఈ ఆహార పదార్థాలను దూరంగా ఉంచాలి.

కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో మనిషి శరీరానికి కావల్సిన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కూరగాయలు, పండ్లలో కేలరీలు తక్కువగా ఉండి..ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కూరగాయలు, పండ్లు, ప్లాంట్ ఫుడ్స్ గుండె రోగాల్ని నియంత్రించడంలో దోహదపడతాయి. అందుకే మీ డైట్‌లో ఆకు పచ్చని కూరగాయల్ని చేర్చాలి.

ఇక తృణ ధాన్యాల్లో ఫైబర్ మోతాదు అధికంగా ఉంటుంది. ఇందులో పోషక పదార్థాలు కూడా ఎక్కువే. బ్లడ్ ప్రెషర్, గుండె సంబంధిత వ్యాధుల్ని తగ్గిస్తాయి. ప్రొసెస్డ్ ఫుడ్‌ను దూరంగా పెట్టి..ఆ స్థానంలో తృణ ధాన్యాల్ని చేర్చాలి.

మీరు తినే ఆహారంలో ఉప్పు విషయంలో జాగ్రత్త అవసరం. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటుకు గురవుతారు. ఇది గుండెపోటు ముప్పును పెంచుతుంది. ఉప్పు వాడకాన్ని తగ్గించడం ద్వారా వ్యాధుల్ని దూరం చేయవచ్చు.

# ఖర్గేకే గెలుపు అవకాశాలు ?



**న్యూఢిల్లీ:** ఇక అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీకి దిగితే అందులో ఒకాయన స్క్రూటినీలోనే పోయారు. ఇక మిగిలింది కురు వృద్ధుడు మల్లిఖార్జున ఖర్గె కేంద్ర మాజీ మంత్రి శశిధరూర్. ఈ ఇద్దరూ కూడా తామే గెలుస్తామని నమ్మకంగా చెబుతున్నారు. కానీ కాంగ్రెస్ లో ఖర్గె పట్ల గాంధీల ప్రేమ చూసినా ఆయన రాష్ట్రాలకు వచ్చినపుడు కాంగ్రెస్ నాయకులు పలికిన స్వాగతం చూసినా ఆయన గాంధీల మనిషి గెలిచే మనిషి అని ఇట్టే చెప్పవచ్చు.ఇక శశిధరూర్ పోటీ ఎందుకు అంటే ఆయనకే తెలియాలి. ఆయన మాత్రం కాంగ్రెస్ లో ఈసారి పోటీ మామూలుగా ఉండదని భారీ స్టేట్మెంట్స్ ఇస్తున్నారు. 1997 2000లో జరిగిన ఎన్నికల కంటే కూడా ధీటుగా ఈసారి ఎన్నికలు ఉంటాయని సైలెంట్ ఓటింగ్ జరిగి ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తాయని చెబుతున్నారు. కానీ థరూర్ మాటలను కాంగ్రెస్ లోనే ఎవరూ నమండంలేదు. యధాప్రకారం గాంధీలు ప్రతిష్టించిన ఖర్గె సీట్లో కూర్చుంటారు అని ఇప్పటికే అంతా డిసైడ్ అయ్యారు.ఈ నేపథ్యంలో ఖర్గె తనకు సోనియా గాంధీ సపోర్ట్ ఉంది అని అన్నట్లుగా వార్తలు పెద్ద ఎత్తున ప్రచారం అయ్యాయి. మరి అవి ఎలా పుట్టుకువచ్చాయో ఏమో కానీ ఖర్గె ఎటూ గాంధీల మనిషి అని అనుకుంటున్న వారు ఎవరూ దాని మీద షాక్ తినలేదు. కానీ ఎన్నికలు చక్కగా జరిపిస్తున్నామని చెప్పుకోవడానికి ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ పెద్దలు ఈ ప్రచారం పట్ల అలెర్ట్ అయ్యారో ఏమో కానీ అదే ఖర్గె ఏమీ లేదు తూచ్ అనేశారు. పైగా తనకు సోనియా గాంధీ మద్దతు ఉందని ఎక్కడైనా చెప్పానా. అలాంటిది ఏమీ లేదు అంటూ లేటెస్ట్ గా ఖండించారు.తన పేరుని కాంగ్రెస్లో సోనియా సహా ఎవరూ సూచించలేదని కూడా ఆయన చెప్పుకున్నారు. గాంధీ ఫ్యామిలీ నుంచి ఎవరూ ఎన్నికల్లో పాల్గొనటం లేదు మద్దతు కూడా ఏ అభ్యర్థికి ఇవ్వడం లేదు అని ఖర్గె క్లారిటీ ఇచ్చేశారు.కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షుడిని 9300 మంది సభ్యులు ఎన్నుకుంటారు వారే లీడర్ అవుతారు అని ఖర్గె అంటున్నారు.దేశంలో మోడీ పాలనలో సీబీఐ ఈడీ వంటి శక్తులను ప్రయోగిస్తున్నారని ప్రజాస్వామ్యం కుంటుబడుతోందని వాటిని ధీటుగా ఎదుర్కొనేందుకు తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నాను అని చెప్పుకున్నారు. తనకు కాంగ్రెస్ వాదుల నుంచే మద్దతు ఉంది తప్ప గాంధీల నుంచి కాదు అని ఖర్గె అంటున్నారు. ఇవన్నీ ఎలా ఉన్నా ఖర్గె గాంధీల మనిషి అని తెలిసే ఆయనకు మద్దతు ఇస్తున్నారు.ఇది ఓపెన్ సీక్రెట్ మరి సోనియా మద్దతు అని వార్త ఎవరు పుట్టించారో కానీ ఆమెను మళ్లీ బయటకు లాగి ఖర్గెకి మరింతగా విజయావకాశాలు పెంచడానికే ఇలా చేశారా అన్న చర్చ సాగుతోంది. మొత్తానికి సపోర్ట్ లేదు అని ఖర్గె అంటున్నా అంతా మాత్రం ఆయనకు గాంధీల ఫుల్ సపోర్ట్ ఉంది అంటున్నారు. రేపు 17న ఎన్నికలు అయి ప్రెసిడెంట్ అయ్యాక ఖర్గె నోట ఇదే ఫస్ట్ మాటగా వస్తుందని అంటున్నారు.

# 'గర్భధారణ పిల్లల పెంపకంలో పోషకాహార అవసరాలు' అనే అంశంపై వెబ్‌నార్

**విజయవాడ, (పీఐబీ):** గర్భధారణ సమయంలో, స్త్రీకి, ఆమె పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి, ప్రసవానంతర సంరక్షణ చాలా అవసరమని చెప్పిన ప్రాజెక్ట్ డైరెక్టర్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ (ఎన్‌టీఆర్ జిల్లా). కె. ఉమా దేవి, ఈ రకమైన నివారణ ఆరోగ్య సంరక్షణ ద్వారా, ఒక మహిళ గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన ప్రవర్తన గురించి నైపుణ్యం కలిగిన ఆరోగ్య సిబ్బంది నుంచి నేర్చుకోగలదని, గర్భధారణ, ప్రసవ సమయాలలో సంకేతాలను బాగా అర్థం చేసుకోవచ్చని వారికి అవసరమైన సామాజిక, భావోద్వేగ మానసిక మద్దతును పొందవచ్చని ఆమె వివరించారు. పోషణ్ మహాలో భాగంగా నిర్వహించిన వెబ్‌నార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమెబీ "గర్భధారణ, పిల్లల పెంపకం సమయంలో పోషకాహార అవసరాలు" అనే అంశంపై, మొదటి త్రైమాసికంలో చెక్-అప్ చేయించుకున్న మహిళల శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

మాజీ ఆర్‌జేడీ (ఐసీడీఎస్) మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ మార్పు ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఆర్. సుయా జేజ్ మాట్లాడుతూ, ఒక శిశువు పెరుగుదల, అభివృద్ధికి ప్రసవానికి అనుగుణంగా స్త్రీ శరీరం గర్భం ప్రసవానంతర కాలంలో చాలా మార్పులకు లోనవుతుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన కొత్త తల్లి లేదా గర్భిణీ స్త్రీకి పోషకాహారం తీసుకోవడం పర్యవేక్షించడం చాలా ముఖ్యం. గర్భం స్త్రీకి గందరగోళంగా సవాలుగా ఉండే సమయం ఇది, గర్భధారణ సమయంలో ఆమె తీసుకునే ఆహారం తల్లి బిడ్డ ఆరోగ్యం రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలిపారు. కొత్త తల్లులకు సరైన పోషకాహారం అవసరం, ప్రత్యేకించి సులభమైన ప్రసవం, తల్లిపాలు మొత్తం ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదల, అభివృద్ధికి అనుగుణంగా స్త్రీ శరీరం ఈ దశ జీవితంలో చాలా మార్పులకు లోనవుతుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన సాఫీ గర్భం కోసం స్త్రీ పోషకాహారాన్ని పర్యవేక్షించడం చాలా కీలకం అని ఆమె జోడించారు. ఈ రోజుల్లో తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా ఉన్న ప్రసూతి పోషకాహార లోపాన్ని నొక్కి చెబుతూ, గర్భధారణకు ముందు, సమయంలో తర్వాత, స్త్రీ ఆరోగ్యం పోషకాహారం ఆమె పిల్లల ప్రారంభ పెరుగుదల అభివృద్ధిని ప్రభావితం చేస్తుందని ఆమె అన్నారు. భారతదేశంలో ఐదవ వంతు ప్రసూతి పోషకాహార లోపం కారణంగా అని ఆమె అంచనా వేశారు, ప్రతిగా, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలు 68 శాతం మంది పిల్లల పోషకాహారలోపం వల్ల జరుగుతున్నాయి.

మరో వక్త, కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఫుడ్ టెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. హేమమాలిని మాట్లాడుతూ, కొత్త గా గర్భం ధరించే తల్లులు వారి శరీరంలో అనేక శారీరక హార్మోన్ల గర్భధారణ-సంబంధిత మార్పులను ఎదుర్కొంటారని, వారి ఆహారం పోషక అవసరాలు మునుపటి కంటే ఇతరులతో పోలిస్తే భిన్నంగా ఉండవచ్చని అన్నారు. గర్భధారణ తర్వాత. ప్రజల ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకుంటే, చాలా మంది గర్భిణీ స్త్రీలు తమకు వారి పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన పోషకాహార భోజన పథకాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. చక్కెర, కొవ్వు పదార్థాలు మితంగా తీసుకోవాలి. ఎత్తు, బరువు వయస్సు ఆధారంగా గర్భధారణ సమయంలో ఖచ్చితంగా ఏమి ఎంత ఎక్కువగా తీసుకోవాలి! అనేదానిపై వైద్యుల్ని సంప్రదించాలి. గర్భధారణ ప్రారంభానికి ముందు అధిక బరువు ఉన్న స్త్రీలు గర్భధారణ సమయంలో గర్భధారణ మధుమేహం, రక్తపోటు, ప్రీఎక్లాంప్సియా, నాన్-నేచురల్ డెలివరీ, అలాగే పేలవమైన గర్భం తల్లి పాలు ఇవ్వడం వంటి అదనపు సవాళ్ళను ఎదుర్కొంటారు. భారతదేశంలోని మహిళల్లో అధిక బరువు రేట్లు పెరగడానికి ఆహారపు అలవాట్లు మారడం కారణంగా శక్తి వ్యయం తగ్గడం వంటి వివిధ కారకాలు కారణమని చెప్పవచ్చు.

దేశంలో సంస్థాగత జననాలు 2015-16లో 78.9 శాతం నుండి 2019-21లో 88.6 శాతానికి పెరిగాయని, ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 డేటాను ఐసిడిఎస్, విజయవాడ సూపర్‌వైజర్ డి. సరిత చూపారు . అదేవిధంగా, ప్రభుత్వ సౌకర్యాలలో సంస్థాగత జననాలు కూడా 2015-16లో 52.1 శాతం నుండి 2019-21లో 61.9 శాతానికి సానుకూల పెరుగుదలను నివేదించాయి. విటమిన్ ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భధారణ సమయంలో స్త్రీ తన పోషకాహార అవసరాలను తీర్చుకోవడం చాలా ముఖ్యం అని ఆమె నిర్ధారించారు. సరిగ్గా తినడం ద్వారా మొదటి నుండి ఆహార అలవాట్లను మార్చుకోవడం ద్వారా, పిల్లల జీవితంలో సాధ్యమైనంత గొప్ప ప్రారంభాన్ని అందించవచ్చు. తక్కువ-ధర, ఆకర్షణీయంగా ప్యాక్ చేసిన ప్రాసెస్ చేసిన ఆహారాలు కూడా సులభంగా అందుబాటులోకి వచ్చాయి. -కొవ్వు చక్కెర అధిక కంటెంట్ కలిగిన ఈ ఆహారాలు రోజువారీ పనులు నిర్వహించుకోడానికి అవసరమైన శక్తిని, అదనపు శక్తిని తీసుకునే సంభావ్యతను పెంచుతాయి.

ఈ వెబ్‌నార్‌లో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, విజయవాడ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# దగ్గుమందు తయారీలో 12 లోపాలు.. మైడెన్ ఫార్మాకు షోకాజ్ నోటీసుల జారీ



దగ్గు, జలుబు నివారణకు సిరప్‌లు వినియోగించడంతో గాంబియాలో 66 మంది చిన్నారులు మృత్యువాతపడ్డారు. ఈ సంఘటన అంతర్జాతీయస్థాయిలో తీవ్ర సంచలనం సృష్టించింది. హర్యానాలోని మైడెన్ ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తిచేసిన నాలుగు సిరప్‌ల కారణంగానే సెప్టెంబరులో ఈ మరణాలు సంభవించాయి. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నవంబరు 14లోగా సమాధానమివ్వాలి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఇవి తయారు చేసిన మైడెన్ ఫార్మాస్యూటికల్స్‌కు హర్యానా ఔషధ నియంత్రణ సంస్థ షోకాజ్ నోటీసులు జారీచేసింది. తయారీ లైసెన్స్ ఎందుకు రద్దుచేయకూడదో చెప్పాలని పేర్కొంది. దగ్గు మందు తయారీ, పరీక్షకు సంబంధించిన వివరాలను లాగ్ బుక్ లో నమోదు చేయలేదు. లాగ్ బుక్స్ నిర్వహించడంలేదని వెల్లడైంది. నోటీసులకు కంపెనీ నవంబరు 14వ తేదీలోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది.

గతంలోనే మన రాష్ట్రాలు నాణ్యతపై అభ్యంతరం తెలిపాయి సార్బిటాల్ సొల్యూషన్, ప్రొపైలిన్ గ్లైకాల్, సోడియం మిథైల్‌పరాబెన్ బ్యాచ్ నంబర్ల వివరాలు లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. తయారీ ప్రక్రియలో పరీక్షలకు సంబంధించిన వివరాలు కూడా సంస్థ ఇవ్వలేదు. గతంలో కూడా మనదేశంలోని నాలుగు రాష్ట్రాలు నాణ్యత లేదంటూ ఈ మందులపై అభ్యంతరాలను వ్యక్తం చేశాయి. 2011లో మైడెన్ పై వియత్నాం నిషేధం విధించింది.

చిన్నారుల్లో దెబ్బతిన్న కిడ్నీలు కొఫెక్స్‌మలిన్ బేబీ కాఫ్ సిరప్, ప్రొమెథాజైన్ ఓరల్ సొల్యూషన్, మాకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్ సిరప్‌ల ఉత్పత్తి నిలిపివేయాలని హర్యానా అధికారులు ఆదేశించారు. గాంబియాలో ఇవి వాడిన చిన్నారులు మరణించడంతోపాటు మరికొందరికి కిడ్నీలు దెబ్బతిన్నాయి. తక్షణమే వీటిని నిలిపివేయాలంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశించడంతోపాటు ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసింది. ఈ సిరప్స్ లో ప్రమాదకర స్థాయుల్లో డైథిలీన్ గ్లైకాల్, ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నాయి. మైడెన్ ఫార్మా తయారుచేసిన ఈ సరిప్స్ భారత్ లో విక్రయించడానికి, మార్కెటింగ్ చేయడానికి వీల్లేదని, ఇవి ఎగుమతికే అనుమతి పొందాయని హర్యానా ఆరోగ్యశాఖ మంత్రి అనిల్ విజ్ తెలిపారు. ఈ ఔషధాలను కోల్ కతాలోని సెంట్రల్ డ్రగ్ ల్యాబ్ కు పంపించామని, తనిఖీల్లో 12 లోపాలు బయటపడటంతో ఉత్పత్తి నిలిపివేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు.

# విశాఖ గర్జన దేనికి? : పవన్ కళ్యాణ్!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తరాంధ్రలో రాజకీయం రసవత్తరంగా మారింది. అధికార విపక్ష పార్టీల మధ్య ఈనెల 15వ తేదీన పోటాపోటీగా కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో మాటల తూటాలు పేలుతున్నాయి. 15వ తేదీన విశాఖ వైసిపి గర్జన జరగనుండగా అదే రోజున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన మూడు రోజుల పాటు కొనసాగబోతోంది. దీంతో రసవత్తరంగా రాజకీయం మారింది. పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ వైసీపీ నేతలు..

సోషల్ మీడియా వేదికగా విశాఖ గర్జనను టార్గెట్ చేస్తున్న పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికేంద్రీకరణ,మూడు రాజధానులకు మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 15వ తేదీన విశాఖ గర్జన పేరుతో కార్యక్రమాన్ని చేపడుతుండగా, ఈనెల 15వ తేదీ నుంచి మూడు రోజులపాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా 16వ తేదీన విశాఖలో జనవాణి నిర్వహించడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో ఆయన భేటీ కానున్నారు.

ఇక 15 వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశాఖ గర్జన కార్యక్రమంపై ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్ర గా ఏపీని మార్చాలన్న పవన్ కళ్యాణ్ వికేంద్రీకరణ అని చెప్పే బదులు యునైటెడ్ స్టేట్స్ అఫ్ ఆంధ్ర గా రాష్ట్రాన్ని ప్రకటించాలని వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన పవన్ కళ్యాణ్ విశాఖ జిల్లాలోని రుషికొండ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ మౌంట్ దిల్ మాంగే మోర్ ధన వర్గ కుల స్వామ్యానికి చిహ్నం పి. ఎస్ బూతులకు కూడా అంటూ పవన్ కళ్యాణ్ వైసిపి నేతల తీరును ఎద్దేవా చేశారు. వైసిపి మూడు రాజధానులు కంటే రాష్ట్రంలో 26 జిల్లాలను 26 రాష్ట్రాలు గా మార్చాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. అప్పుడు దానికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా గా పేరు పెట్టొచ్చని ఎద్దేవా చేశారు.

విశాఖ గర్జన దేనికి ? ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ ఇక తాజాగా మరోమారు విశాఖ గర్జన కార్యక్రమం పై విరుచుకు పడిన పవన్ కళ్యాణ్ విశాఖలో గర్జన దేనికి అంటూ ప్రశ్నించారు. విశాఖ ఆసుపత్రులలో మరణించిన వారి మృతదేహాలను తరలించడానికి వాహనాలు కూడా సమకూర్చనందుకా.. ? కన్నుమూసిన బిడ్డను భుజాన వేసుకుని బైక్ పై తీసుకెళ్ళేలా చేసినందుకా? అంబులెన్స్ మాఫియాను పెంచి పోషిస్తున్నందుకా? అంటూ పవన్ కళ్యాణ్ ఒక వార్తా పత్రికలో ప్రచురితమైన వార్త పేపర్ క్లిప్పింగ్ ను పోస్ట్ చేసి వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. దేనికి గర్జన అంటూ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో ప్రశ్నించారు.

గర్జనను టార్గెట్ చేస్తూ పవన్ కళ్యాణ్ వరుస ట్వీట్ లు నిన్నటికి నిన్న వరుస ట్వీట్లు సంధించిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అనేక సమస్యలను ఏకరువు పెట్టారు. దేనికి గర్జనలు అంటూ ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ రోడ్లు వేయనందుకా? చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్నందుకా? సీపీఎస్ మీద మాట మార్చినందుకా? ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వనందుకా? పోలీసులకు టిఏ, డిఏలు ఇవ్వనందుకా? అంటూ మండిపడ్డారు. అందమైన అరకు పేరును కాస్తా గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేసినందుకా? గంజాయి కేసుల్లో రాష్ట్రాన్ని ఒకటో స్థానంలో నిలిపినందుకా? అని ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ చేయనందుకా? జగన్ విదేశీ విద్య స్కీమ్ కు పేరుమార్చి.. నిధులు ఇవ్వనందుకా అంటూ నిలదీశారు.

రాష్ట్రంలో సమస్యలను ప్రస్తావిస్తూ జగన్ సర్కార్ ను టార్గెట్ చేసిన పవన్ కళ్యాణ్ అంతేకాదు ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తున్నందుకా? విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లతో మరుగు దొడ్లఫోటోలు తీయిస్తున్నందుకా? మద్యం షాపుల దగ్గర డ్యూటీలు వేసినందుకా? అంటూ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచినందుకా? ప్రజలు కోరిన మీదట ఛార్జీలు పెంచామని చెప్పుకున్నందుకా? రైతులను, కౌలు రైతులను మోసం చేసినందుకా? అని ప్రశ్నించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అనేక సమస్యలను ప్రస్తావించిన పవన్ కళ్యాణ్ తాజాగా మరోమారు విశాఖలో గర్జన దేనికీ అంటూ గర్జించారు.

# బీమా పాలసీలపై జిఎస్టి రద్దు చెయ్యాలి



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పాలసీదార్లపై జి.ఎస్.టి రద్దు చెయ్యాలి అని బోనస్ పెంచాలని, మెరుగైన సేవలు అందించాలని, ఏజెంట్స్ గ్రూఫ్ ఇన్సూరెన్స్ పెంచాలని, గ్రాడ్యుటీ పెంచాలని, క్లియా,డైరెక్ట్ ఏజెంట్ల ప్రయోజనాలు పెంచాలని తదితర డిమాండ్లతో చేస్తున్న ఎల్.ఐ.సి. ఏంజెట్స్ చేస్తున్న ఆందోళన ఉధృతంగా సాగుతోంది. లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏజెంట్స్ లియాఫీ ఆధ్వర్యంలో ఏజెంట్లు పిఠాపురం ఎల్ ఐ సి కార్యాలయం వద్ద రెస్ట్ డే పాటిస్తూ అన్ని ఆర్థిక లావాదేవీలు నిలిపివేశారు. నల్లరిబ్బన్లు ధరించి ప్లేకార్డులు తో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఎల్.ఐ.సి.ఏజెంట్స్ అసోసియేషన్ డివిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రావుల మాధవరావు, పిఠాపురం బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి లోకారెడ్డి రామకృష్ణ అధ్వర్యంలో పాలసీలపై లోన్ పై వడ్డీ తగ్గించాలని, ఏజెంట్స్ పిల్లలకు ఎడ్యుకేషన్ రుణాలు మంజూరు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు.

కార్యక్రమంలో చెల్లూరి ప్రసాద్,బి.ఎస్.ప్రకాశ్ రావు,ఉడతా రామచంద్రరావు,చింతా సూర్యనారాయణ మూర్తి,పండు రాఘవులు, క్లియా డివిజనల్ ట్రెజరర్ కొన వెంకట లోవరాజు, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గున్నాబత్తుల రాంబాబు,ఏ.ఏ.కాన్, కాళ్ళ నాగేశ్వరరావు, మాచర్ల శ్రీనివాసరావు, కృష్ణ మోహన్, చింతా అప్పారావు, కె.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోవా తీరంలో కుప్పకూలిన మిగ్ 29కె యుద్ధ విమానం : విచారణకు ఆదేశం!!



గోవాలో మిగ్29 కె యుద్ధవిమానం కుప్పకూలిపోయింది. మిగ్ 29 కె యుద్ధ విమానం తిరిగి స్థావరానికి వస్తున్న క్రమంలో గోవా తీరంలో సముద్రంలో కుప్పకూలింది. సాంకేతిక లోపం కారణంగా గోవా తీరంలో సముద్రంలో విమానం కుప్పకూలింది అని ఇండియన్ నేవీ వెల్లడించింది. విమానం అరేబియా సముద్రం మీదుగా, గోవా తీరం నుండితిరిగి స్థావరానికి వస్తున్న క్రమంలో ఒక్క సారిగా సాంకేతిక సమస్య తలెత్తటంతో ఈ ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో పైలట్ సురక్షితంగా బయటపడ్డాడని సమాచారం. ప్రమాదం జరుగుతున్న సమయంలో పైలెట్ ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని ఇండియన్ నేవీ వెల్లడించింది. ఈ ఘటనపై వేగవంతమైన శోధన కొనసాగుతోంది. సముద్రంలో పడిన విమానం కోసం గాలిస్తున్నట్లు భారత నావికా దళ అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ఘటనకు గల కారణాలు తెలుసుకోవడానికి బోర్డ్ ఆఫ్ ఎంక్వయిరీ ఆదేశించినట్టు గా భారత నావికా దళం వెల్లడించింది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.


SITUATION VACANT
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram.
Call :8685663763

DRY FRUITS
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/-
Call :7680039666

REQUIRED
COOK (Male / Female) for hostel at Vizianagaram.
Call :9177734568

FOR SALE (HOUSE)
145Sqrd Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

FOR SALE (SITE)
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram
Call :8500528021

FOR SALE (HOUSE)
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

Flat For sale:
BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale
Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale
Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest call me now 8500528021

Flat For sale
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale
VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ slite rate Negotiable.."Ready for construction""Contact"MN Real Estate"9441114657

Flat For sale
1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa"
Contact No: 8500528021

Flat For sale
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

Medical Representative
needed for 41years old reputed organization at vizianagaram.
call: 8685663763

## విశాఖపట్నంలో కొత్త ఓబిటిబి సెంటర్లో తన కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ లో మరింతగా విస్తరించిన ఓరియంట్ బెల్ టైల్స్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో టైల్స్ రంగంలో అప్రతిహతంగా దూసుకుపోతోంది ఓరియంట్ బెల్ టైల్స్. ఇప్పటికే ఎన్నో వినూత్నమైన ఉత్పత్తులతో వినియోగదారులకు దగ్గరైన ఓరియంట్ బెల్ టైల్స్... విశాఖపట్నంలో మరో బొటిక్ స్టోర్ని ఏర్పాటు చేసింది. విశాఖలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓబిటిబి సెంటర్ ద్వారా (విజయ్ టైల్స్ ఏజెన్సీస్) ఆంధ్రప్రదేశ్లో తమ వ్యాపారాన్ని మరింతగా విస్తరించేందుకు, వినియోగదారులకు దగ్గరయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

విశాఖపట్నంలోని స్టోర్ని 2500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఇల్లు మరియు ఆఫీస్కు అలాగే వాణిజ్య అవసరాలకు కావాల్సిన అన్ని టైలిని ఇక్కడ అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇకనుంచి వినియోగదారులు ఈ స్టోర్కు వచ్చి విభిన్న రకాల్లో ఉండే వాల్ మరియు ఫ్లోర్ టైల్స్ని చూడవచ్చు.

"ఓరియంట్ బెల్ టైల్స్ మొత్తం టైల్స్ విక్రయ ప్రక్రియను సులభతరం చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. పరిశ్రమలోని ప్రముఖ బ్రాండ్లలో ఒకటైన ఈ సంస్థతో, ఈ ప్రయాణంలో వారితో చేరడానికి చాలా సంతోషంగా ఉంది. అలాగే ఇన్నోవేషన్ ద్వారా మరిన్ని నాణ్యమైన టైల్స్ని అందించడానికి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు శ్రీ ఏపీ రామకృష్ణారావు ఈ సరికొత్త స్టోర్లో ఓబిఎల్ డిజిటల్ టూల్స్ టెక్నాలజీని ఏర్పాటు చేశారు.

# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి నూతన పథకాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఈ రోజు 2022-23 నుండి 2025-26 వరకు 15వ ఆర్థిక సంఘం యొక్క మిగిలిన నాలుగు సంవత్సరాలకు ఈశాన్య ప్రాంతానికి ప్రధాన మంత్రి డెవలప్‌మెంట్ ఇన్షియేటివ్ ఫర్ నార్త్ ఈస్ట్ రిజన్ (పిఎం-డిఈవిఐఎన్ఈ) అనే కొత్త పథకానికి ఆమోదం తెలిపింది. కొత్త పథకమైన పిఎం-డిఈవిఐఎన్ఈ 100% కేంద్ర నిధులతో అమలయ్యే కేంద్ర రంగ పథకం. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (డిఓఎన్ఈఆర్) ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈ పథకం 2022-23 నుండి 2025-26 వరకు (15వ ఫైనాన్స్ కమిషన్ వ్యవధిలో మిగిలిన సంవత్సరాలు) నాలుగు సంవత్సరాల కాలంలో రూ.6,600 కోట్లతో అమలు చేయబడుతుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రాజెక్టలను 2025-26 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి. తద్వారా ఈ సంవత్సరానికి మించి ఎటువంటి కట్టుబడి బాధ్యతలు ఉండవు. ఇది ప్రాథమికంగా 2022-23 మరియు 2023-24లో పథకం కింద ఆంక్షల ముందు లోడింగ్‌ను సూచిస్తుంది. 2024-25 మరియు 2025-26లో ఖర్చులు కొనసాగుతుండగా మంజూరైన పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రాజెక్టలను పూర్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈ మౌలిక సదుపాయాల కల్పన, మద్దతు పరిశ్రమలు, సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులు మరియు యువత మరియు మహిళలకు జీవనోపాధి కార్యకలాపాలను సృష్టిస్తుంది. తద్వారా అది ఉపాధి కల్పనకు దారి తీస్తుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈని నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ లేదా సెంట్రల్ మినిస్ట్రీలు/ఏజెన్సీల ద్వారా డోనర్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది. పిఎం-డిఈవిఐఎన్ఈ కింద మంజూరైన ప్రాజెక్టలు స్థిరంగా ఉండేలా వాటికి తగిన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోబడతాయి. సమయం మరియు అధిక వ్యయంతో కూడిన నిర్మాణ ప్రమాదాలను పరిమితం చేయడానికి సాధ్యమైనంత వరకు ఇంజినీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్‌స్ట్రక్షన్ (ఈపీసి) ప్రాతిపదికన అమలు చేయబడుతుంది.

**పిఎం-డిఈవిఐఎన్ఈ లక్ష్యాలు:**

(ఎ) ప్రధానమంత్రి గతి శక్తి స్ఫూర్తితో మౌలిక సదుపాయాలకు సమయోచితంగా నిధులను సమకూర్చడంబీ

(బి) ఎన్ఈఆర్ అవసరాల ఆధారంగా సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు

(సి) యువత మరియు మహిళల జీవనోపాధి కార్యకలాపాలను మెరుగుపరచడం

(డి) వివిధ రంగాలలో అభివృద్ధి అంతరాలను పూరించడం.

ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ఇతర ఎండిఓఎన్ఈఆర్ పథకాలు పథకాలు కూడా ఉన్నాయి. ఎండిఓఎన్ఈఆర్ పథకాల కింద ప్రాజెక్టల సగటు పరిమాణం దాదాపు రూ.12 కోట్లు మాత్రమే. పిఎం-డిఈవిఐఎన్ఈ అవస్థాపన మరియు సామాజిక అభివృద్ధి ప్రాజెక్టలకు మద్దతునిస్తుంది. అవి పరిమాణంలో పెద్దవిగా ఉండవచ్చు మరియు వివిధ ప్రాజెక్టలకు బదులుగా ఎండ్-టు-ఎండ్ డెవలప్‌మెంట్ సొల్యూషన్‌ను కూడా అందిస్తుంది. ఎండిఓఎన్ఈఆర్ లేదా మరే ఇతర మంత్రిత్వ శాఖ/డిపార్ట్‌మెంట్ యొక్క ఇతర పథకాలతో పిఎం-డిఈవిఐఎన్ఈ కింద ప్రాజెక్ట్ మద్దతు యొక్క నకిలీలు లేవని నిర్ధారించబడుతుంది.

నార్త్ ఈస్టర్న్ రీజియన్ (ఎన్ఈఆర్)లో అభివృద్ధి అంతరాలను తొలగించడానికి కేంద్ర బడ్జెట్ 2022-23లో పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రకటించబడింది. ఈశాన్య ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రకటన మరొక ఉదాహరణ.

పిఎం-డిఈవిఐఎన్ఈ అనేది ఎన్ఈఆర్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న వనరుల పరిమాణానికి అదనపు అంశం. ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర పథకాలకు ఇది ప్రత్యామ్నాయం కాదు.

పిఎం-డిఈవిఐఎన్ఈ కింద 2022-23కి ఆమోదించబడే కొన్ని ప్రాజెక్టలు బడ్జెట్ ప్రకటనలో భాగం. గణనీయమైన సామాజిక ఆర్థిక ప్రభావం లేదా సాధారణ ప్రజలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలతో కూడిన ప్రాజెక్టలు (ఉదా అన్ని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలల్లో సమగ్ర సౌకర్యాలు మొదలైనవి) భవిష్యత్తులో పరిగణించవచ్చు.

పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రకటనకు సమర్థన ఏమిటంటే ప్రాథమిక కనీస సేవల (బిఎంఎస్)కి సంబంధించి ఈశాన్య రాష్ట్రాల పారామితులు జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉన్నాయి. నీతి ఆయోగ్, యుఎన్‌డిపి మరియు ఎండిఓఎన్ఈఆర్ రూపొందించిన బిఈఆర్ డిస్ట్రిక్ట్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోడ్ (ఎస్‌డిజి) ఇండెక్స్ 2021-22 ప్రకారం క్లిష్టమైన అభివృద్ధి అంతరాలు ఉన్నాయి. ఈ బిఎంఎస్ లోటుపాట్లు మరియు అభివృద్ధి అంతరాలను నివారించడానికి ఈ కొత్త పథకం పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రకటించబడింది.

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

టెండరు నోటీసు నెం. 10/డబ్ల్యుడబ్ల్యుఎస్/ఆర్‌వైపిఎస్/2022, తేది. 11-10-2022

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ఆర్‌వైపిఎస్, దక్షిణ మధ్య రైల్వే, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు దిగువ తెలిపిన ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.: 1: టెండరు నెం.: జిఆర్/ఎం/186/ఆర్ఎస్‌పి/10/2022; వివరము & పరిమాణం : 3002 సంఖ్య వేగన్ల యందు 24 నెలల కాలమునకు ఎలాస్టిక్ టైప్ వేగన్లపై "రెట్రో ఫిట్‌మెంట్ ఆఫ్ హై కెపాసిటీ హై టెన్సైల్ సిజిస్, సిసి సైడ్ బేరర్స్ మరియు నాన్ మెటాలిక్ స్కబ్బర్ వెడ్జెస్ చేయుట. పూర్తి చేయు కాలము:- 24 నెలలు; టెండరు విలువ: రూ. 3,56,22,118.58; టెండరు డాక్యుమెంట్ వెల: లేదు, జమ చేయవలసిన ధరావత్తు రూ. 3,28,200/-;

వ.నెం.: 2; టెండరు నెం.: జిఆర్/ఎం/188/బిఆర్ఎస్/10/2022; వివరము & పరిమాణం : షెడ్యూలు పరిమాణము ప్రకారము 12 నెలల పాటు బాడీ రిపేర్ షాప్ యందు వివిధ కార్యక్రమములు అనగా ఫిట్‌మెంట్, రివిటింగ్, వెల్డింగ్ ఆన్ బిఓఎక్స్ ఎన్‌హెచ్ఎల్ & బిఓఎక్స్ఎన్ వేగన్లపై చేయుటకు లభ్యత సోర్సింగ్. పూర్తి చేయు కాలము:- 12 నెలలు; టెండరు విలువ: రూ. 1,94,31,436.34; టెండరు డాక్యుమెంట్ వెల: లేదు, జమ చేయవలసిన ధరావత్తు రూ. 2,47,200/-;

ఆఫర్ కాలపరిమితి: తెరచు తేదీ నుండి 60 రోజులు; టెండరు తరహా : పనులు ఐఆర్‌జిసిసి-2022చే పర్యవేక్షించబడు టెండరు. టెండరింగ్ విధానము: ఓపెన్ టెండర్- పనులు, సింగిల్ ప్యాకెట్ విధానము. ఇదే తరహా పని: వర్తించును. బిడ్ మూసివేయు తేదీ మరియు సమయం : 15.00 గం. తేది. 04.11.2022. బిడ్ తెరచు తేదీ మరియు సమయం : గం. 15.15 లు తేది. 04.11.2022. ప్రీ-బిడ్ మీటింగ్: తేది. 18.10.2022. గం. 14.30ని.లకు టెండరు డాక్యుమెంట్ మరియు ఏవైన సవరణలు ఉన్నచో : వెబ్సైట్ "http://www.ireps.gov.in" టెండరు డాక్యుమెంట్ మరియు ఏవైనా మార్పులు/సవరణల కొరకు.

డిప్యూటీ. చీఫ్ మెకానికల్ ఇంజనీర్/డబ్ల్యుడబ్ల్యుఎస్/గుంటుపల్లి
A1191

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

## 500 కోట్ల విలువైన స్థలం గెలుచుకున్న దేవాదాయ శాఖ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 1957లో చెముడు ఎస్టేట్ మహారాణి వైరిచర్ల చంద్రమణి పట్ట మహాదేవి రిజిస్టర్డ్ వీలునామా ద్వారా నగరంలోని అంబికాబాగ్‌లో గల శ్రీరాములవారి దేవాలయంనకు రెండు ఎకరాల 71 సెంట్లు అలాగే ఈ ఆలయ నిర్వహణ నిమిత్తం అనకాపల్లి జీఎం వార్డులో సర్వే నెంబరు 66లో 29 ఎకరాల 71 సెంట్లు భూమిని బహుమతిగా ఇచ్చి రిజిస్టర్ చేయించారు. అయితే ఈ భూమిని అన్యాయంగా సొంతం చేసుకునేందుకు బి.వి.ఆర్.నాయుడు తదితరులు కబ్జా చేశారు. అనంతరం ఈనాం కోర్టులోనూ అక్కడ ఓడిపోయి సీసీఎల్ఏ కోర్టులోనూ వ్యాజ్యం నడిపారు. ఎన్ని విధాలా ప్రయత్నించినా ఆ స్థలం దేవస్థానానికి చెందినదిగా తీర్పులు వెలువడడంతో కనకమహాలక్ష్మి దేవస్థానం సహాయ కమిషనర్ కె.శిరీష, దేవస్థానం సిబ్బంది, ఛైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తలు, దేవాదాయ శాఖలోని వివిధ అధికారులు అందరూ కలిసి బుధవారం నాడు అనకాపల్లి పట్టణంలో ఉన్న వేంకటేశ్వర బాగ్‌కు చెందియున్న 29 ఎకరాల 71 సెంట్ల స్థలాన్ని స్వాధీనం చేసుకొని అందులో ఉన్న ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావు కు బ్రహ్మారథం

**పార్వతీపురం:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలందరినీ కలుసుకుని సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపిస్తూ, సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసు కుంటున్న ప్రజలందరి ప్రభుత్వం మనది.ఎమ్మెల్యేఅలజంగి జోగారావుపార్వతీపురం పురపాలక సంఘం 13వ వార్డులో గడప గడపనా తిరుగుతూ ప్రజల వద్దనుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు స్వీకరిస్తున్నఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: ఎమ్మెల్య అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం ప్రాంతం 13వ వార్డులో ఈరోజు ఉదయం 104వ రోజున ఘనంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమయినది. గడప గడపకు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ సభ్యులు వండాన కృపాభాయి, వైసీపీ నాయకులు వి నేతాజీ దంపతులు, పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు అంతా కలిసి సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలను అందచేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది.అనంతరం ఆంజనేయ గుడి వీధి వద్ద నుంచి ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి గడపకు వెళ్లి వారికి తమ సీఎం వైఎస్ జగన్ వైసీపీ ప్రభుత్వం ఈ మూడున్నరెళ్ళ పరిపాలనా కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులు పొందుతున్న తీరుపై ఆరాతీస్తూ అర్హులు అందరికీ పథకాలు అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని అర్హత ఉండి సాంకేతిక కారణాలు, మరియేయితర కారణాల రీత్యా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీ వీధులలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గడప గడపనా మహిళలు ఎమ్మెల్యేకి నుదుటిన కుంకుమ బొట్టు పెట్టి, హారతి పట్టి నిండు మనసుతో ఆయన్ను, గౌ, సీఎం గారిని దీవించగా వారందరికీ ఎమ్మెల్యే గారు ధన్యవాదములు తెలియచేసి ఇదే ప్రేమాభి మానాలు వచ్చే ఎన్నికలలో చూపించి రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేస్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సచివాలయ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 8వ జోన్, 98వ వార్డు లోని సింహాచలం, 530 వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో పనులపై సచివాలయాలకు వస్తారని వారిని చిరునవ్వుతో స్వాగతించాలని సూచించారు. "డయల్ యువర్ మేయర్", "స్పందన"లలో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వార్డు సచివాలయాల స్థాయిలోని సమస్యలు ప్రధాన కార్యాలయం వరకు రాకూడదని, ప్రధాన సమస్యలైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం మొదలైన మౌలిక వసతులు సచివాలయ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి, వాటిని 24 గంటలలో పరిష్కరించాలని, సచివాలయాల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు పై అధికారులకు సకాలంలో పంపించి అవి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "స్పందన"లో ఫిర్యాదులు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరించారు. కార్యదర్శులు ఫీల్డ్ విజిట్ చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆదేశించారు.

## పాడేరులో దొంగ అరెస్ట్

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వ్యసనాలకు బానిసై పలుచోట్ల దొంగతనాలకు పాల్పడిన కాకర రవికుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి మూడున్నర తులాల బంగారం, 52 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామంలో నివాసం ఉంటున్న కాకర రవికుమార్ కోడి పందాలు, చిత్తులాటలకు బానిసై పాడేరు, హుకుంపేట మండలాల్లో ఆరు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడని, బాధితుల ఫిర్యాదు మేరకు పాడేరు ఎస్సై లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో నిఘా పెట్టగా ముద్దాయిని అరెస్ట్ చేసి, మూడున్నర తులాల బంగారం, 52 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా చాకచక్యంగా ముద్దాయిని అరెస్ట్ చేసిన ఎస్సై లక్ష్మణ్ రావు, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కనకరాజు, కానిస్టేబుల్ వరప్రసాద్ లను సిఐ అభినందించి రివార్డులు అందజేశారు.

# తెలుగుజనసేన పార్టీ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారు..

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గత చంద్రబాబు హయాంలో గ్రాఫిక్స్ మాయజాలంతో ఆంధ్ర ప్రజలను అయోమయానికి గురి చేసేవారనీ, అసలు రాజధాని అమరావతి లేదనీ ఎవరు అన్నారనీ అన్నీ ప్రాంతాల్లో అభివృద్ధి జగనన్న లక్ష్యం అనీ లేని పోని భ్రమరావతీ గ్రాఫిక్స్ తో కుత్రిమ యాత్రలు తెలుగుసేన పార్టీ వాళ్ళు చేయటం విడ్డూరంగా ఉందని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ఎద్దేవా చేసారు. మంత్రులపై, వైసిపి ప్రభుత్వం పై కొంతమంది తెలుగుజనసేన పార్టీ వాళ్ళు చేస్తున్న వాక్యలుపై జమ్మలమడక స్పందించారు. గతంలో చంద్రబాబు హాయం అమరావతి నిర్మాణం ఎందుకు చేయలేకపోయారనీ, ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధిని చిత్తశుద్ధి ఉన్న నాయకులు ఒప్పుకుంటారనీ, కానీ అమరావతి లో వేల ఎకరాల భూములు రాజధాని కోసం కొనుగోళ్లు చేసిన వారు ఒప్పుకోలేరనీ, నిజంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోరుకునే వారు మూడు రాజధానులు కావాలంటారనీ, నేడు రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధికి జగన్ పనిచేస్తున్నారనీ, కేవలం కొన్ని గ్రామాల కొంతమంది పెయిడ్ ఆర్టిస్టుల యాత్రలు పాద యాత్రలుగా చెప్పుకోవటం సిగ్గు చేటని దుయ్యబట్టారు. గతంలో అమరావతి రాజధాని అని గుంటూరు, విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో చంద్రబాబు ప్రచారం చేస్తే ఆప్రాంత విజ్ఞులైన ప్రజలు వేసిపి పార్టీకు పట్టం కట్టారనీ గుర్తు చేసారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఓర్వలేక రాజధాని వ్యవహారం తీసుకువచ్చి లేని పోని ఆరోపణలతో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండి పడారు, ప్రజల్లో ఉనికి కోసం చేస్తున్న యాత్రలు మినహా తెలుగుదేశం పార్టీ అనూయలు చేస్తున్న అమరావతి యాత్రకు విలువ లేదన్నారు.

## ఆర్టీఐతో ప్రశ్నించే తత్వాన్నిపెంచుకోవాలి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బాధ్యతలను విస్మరించకుండా ఆర్టీఐ చట్టం సహాయంతో ప్రశ్నించగలిగే తత్వాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని ఆర్టీఐ చట్టం రాష్ట్ర రిసోర్స్‌పర్సన్, రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్టీఐ చట్టం అమలు దినోత్సవం సందర్భంగా 'విద్యార్థులు%--%ఆర్టీఐ చట్టం' అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా ప్రయోజనం ఉన్న ఏ సమాచారాన్నైనా అడగడానికి వెనకాడకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుకునే హక్కు ఆర్టీఐ చట్టంతో దక్కిందన్నారు. ఉద్యోగ, ఉపాధి నియామకాలు, పోటీ పరీక్షల అవతవకలు నియంత్రణకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం జరుగు పోటీపరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనంగా జరగడానికి ఆర్టీఐ చట్టం దోహదపడుతుందని, ప్రభుత్వ కార్యాలయాల్లోని సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. 20 ఏళ్ల నాటి సమాచారమైనా అందుబాటులో ఉంటే ఇచ్చి తీరాల్సిందేనని లేకుంటే అధికార యంత్రాంగం కారణాలు వెల్లడిరచాలని అన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించడానికి సామాన్యునికి సిద్ధించిన వజ్రాయుధమని ఆర్టీఐ చట్టం అని కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు.

సమాజ్ వికాస్ సంస్థ అధ్యక్షుడు టి.వి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో కన్వీనర్ ఎం.జగదీష్ ప్రసాద్, సమాజ హిత సంస్థ కన్వీనర్ కె.వి.ఎస్.నరసింహం, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు ఎం.సత్యప్రకాష్, పి.ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నిస్ పేట కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పోస్టుకు కుండ్రపు నామినేషన్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ద ఇన్నిస్పేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలకమండలి ఎన్నికల్లో డైరెక్టర్గా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి %యిఫ్శ్రీబ% లేబర్ యూనియన్ అధ్యక్షులు కొండ్రపు రాంబాబు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నామినేషన్ పత్రం దాఖలు చేశారు నల్ల రామారావు కాళ్ల అప్పలనాయుడు ప్రతిపాదించారు .

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి THATIPAKA MADHU రాజమహేంద్రవరంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంకులకు ఏర్పాట్లలో ప్రజలకు సేవ చేయడంలో సిపిఐ కు అభినావా సంబంధం ఉందని అన్నారు ఇప్పటికి కోపరేటివ్ వ్యవస్థ బలంగా ఉండాలని సిపిఐ మొదటి నుండి కోరుతుందని ఆయన తెలియజేశారు అక్టోబర్ 21న జరిగే ఎన్నికలలో మహాజన సభ్యులు ప్రతి ఒక్కరు కొండ్రపు రాంబాబు ఓటు వేసి కోపరేటివ్ వ్యవస్థ బలాన్ని ఐకమత్యాన్ని నిరూపించాలన్నారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు జట్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ జట్టు లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు పెంట దేవుడు బాబు రెడ్డి వెంకట్రావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సేపేని రవణమ్మ నౌరోజీ తదితరులు పాల్గొన్నారు

## దుర్గ్, కిరండూల్ రైళ్లకు అదనపు కోచ్‌లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నుండి దుర్గ్ వెళ్లే రైలు నెం. 18530 మరియు తిరిగి వచ్చే రైలు నెం. 18529 రైలుకు అలాగే కిరండూల్ వెళ్లే రైలు నెం. 18514 మరియు తిరిగి వచ్చే 18513 రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయగా ఇకపై ఈ రైళ్లలో ఒక రెండవ తరగతి ఏసీ, 2 మూడవ తరగతి ఏసీ, 5 స్లీపర్, 2 జనరల్ క్లాస్ మరియు సెకండ్ క్లాస్ కమ్ లగేజ్ దివ్యాంగ కోచ్‌లు 2 చొప్పున ఏర్పాటు చేసినట్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

## పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభ విస్తృత ప్రచారం

**పార్వతీపురం:** ఉద్యోగ,ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తున్న ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్(పి డి ఎఫ్ )బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కె రమాప్రభ నిబలపరచాలని ప్రజా సంఘాల నాయకులు బి వి రమణ,కే రవీంద్ర ఆర్ తిరుపతి తదితరులు పిలుపునిచ్చారు ఈ మేరకు పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గరుగుబిల్లి లో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు చట్టసభలలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే శక్తులు బలహీన పడుతున్నాయని, దీనిని అధిగమించేందుకు పి డి ఎఫ్ బల పరిచిన అభ్యర్థులను రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.పట్టభద్రులు అంతా నవంబర్ ఏడో తేదీలోగా తమ ఓటు నమోదు చేసు కోవాలని కోరారు.

# భవిత కోసం ఉద్యమిద్దాం.. విశాఖ కోసం గర్జిద్దాం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ''ఇప్పటి వరకు మనం అనేక ఉద్యమాలు చేశాం.. వీటన్నిటికన్నా మించింది విశాఖ గర్జన అని.. ఇది మనం పుట్టిన ప్రాంతం కోసం చేస్తున్నాం'' అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. 15న జరిగే విశాఖ గర్జన సభకు విశాఖ తూర్పు నియోజకవర్గ ప్రాంత ప్రజలను సమాయత్తం చేసేందుకు వుడా చిల్డ్రన్ థియేటర్ లో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమం భావితరాల కోసం చేస్తున్నదిగా అన్ని వర్గాలవారు గుర్తించాలని, మనప్రాంతానికి మంచి జరగాలన్న ఉద్దేశంతో చేస్తున్న ఈ పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు ఉత్తరాంధ్రను వెనుకబాటు తనంలోకి నెట్టేశాయని అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి శ్రీకృష్ణ కమిటీ స్పష్టం చేసినా, చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా ప్రకటించారని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటం రాష్ట్రం కోసం కాదని, హైదరాబాద్ కోసమని, ఇప్పటికీ తెలంగాణలో హైదరాబాద్ తప్ప మిగతా ఏ ప్రాంతం అభివృద్ధి చెందలేదని అమర్నాథ్ అన్నారు. విభజన సమయంలో మనం చాలా నష్టపోయామని, మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేమని ఆయన స్పష్టం చేశారు. మూడు రాజధానుల నిర్ణయం తీసుకుని మూడేళ్ల అయిందని, దీనికి ప్రతిపక్షాలు అనేక అడ్డంకులు కల్పిస్తున్నాయని అన్నారు. విశాఖను రాజధాని కానిచ్చేదిలేదని దండయాత్ర చేస్తున్న వారిపై విశాఖ ప్రజలు గర్జించాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. విశాఖను రాజధానిగా చేయడం వెనుక ఉన్న ఆవశ్యకతను ప్రజలకు వివరించి ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం మనపై ఉందని ప్రజాప్రతినిధులకు మంత్రి అమర్నాథ్ పిలుపునిచ్చారు. భిన్న సంస్కృతులకు ఆలవాలమైన విశాఖ నగరం రాజధానిగా ఎందుకు కాకూడదు అని అమర్నాథ్ ప్రశ్నించారు.

మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ, స్టీల్ ప్లాంట్ ను పోరాడి సాధించుకున్నామని, ఇప్పుడు విశాఖ రాజధాని కాకుండా చేస్తున్న వారితో పోరాడి రాజధానిని తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేసే మంచి పనులను చంద్రబాబు నాయుడు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. అందరూ బాగుండాలని కోరుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అడక్కుండానే విశాఖను పరిపాలన రాజధానిగా చేసే అపూర్వ అవకాశం మనకు ఇచ్చారని అన్నారు. విశాఖలో వైసిపి నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నార%శీ%టూ తెలుగుదేశం పార్టీ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆయన అన్నారు. ఇలా విమర్శిస్తున్న వారు భూములు ఎవరు కబ్జా చేశారో తన వద్దకు వచ్చి చెప్పాలని అవంతి కోరారు. బాబు నీచ రాజకీయాలకు బలి కావద్దని పవన్ కళ్యాణ్ కు అవంతి హితవు చెప్పారు. తూర్పు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జనం గర్జనకు తరలిరావాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో మేయర్ హరి వెంకట కుమారి, వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల, పలువురు కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వీరు చిల్డ్రన్ థియేటర్ నుంచి సిరిపురం జంక్షన్ వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు.

# సూక్ష్మ పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సూక్ష్మ పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహానికి ఏర్పాటుచేసిన జిల్లా పర్యవేక్షణ, అమలు కమిటీ ఆధ్వర్యంలో "ట్రైనింగ్ ఫర్ ట్రైనర్స్" శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు చేపట్టిన చర్యలలో భాగంగా ఏపీఎం, రిసోర్స్ పర్సన్స్ కు అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్వయం ఉపాధి కై చిన్న పరిశ్రమలు స్థాపించాలనే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, గ్రామీణ యువత, నిరుద్యోగ యువతీ యువకులు గ్రామీణ హస్తకళాకారులు, మహిళా శక్తి సంఘాలు, రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యుల లో అర్హులైన వారిని గుర్తించాలన్నారు. వారికి ప్రభుత్వ పరంగా అందించే తోడ్పాటును రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రుణ సౌకర్యం సబ్సిడీలు గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమ కన్వీనరు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన అభ్యర్థుల ఎంపిక క్రమపద్ధతిలో సరళీకృతం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి.ఆర్.డి. ఎ. పి.డి. లక్ష్మీపతి, మెప్మా పి.డి. సరోజిని, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, జిలా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు స్కిల్ డెవలప్మెంట్ అధికారి చాముండేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక అభివృద్ధి సంస్థ (మెపడా) అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న విశాఖలో జరిగే విశాఖ గర్జనను జయప్రదం చేయండి

## వైకాపా నేత జానకి రామరాజు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖను కార్యనిర్వహక రాజధానిగా చేయాలని ఈ నెల 15నవిశాఖలో తలపెట్టిన విశాఖ గర్జనను జయప్రదం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రజలను కోరారు. బుధవారం స్థానిక రింగురోడ్డులోనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి శాసనసభ్యుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి సారధ్యంలో జరుగుతున్న విశాఖ గర్జనను మేధావులు, కార్మికులు కర్షకులు విద్యార్థులు అన్ని వర్గాల వారు మద్దతు పలకాలని ఆయన కోరారు. అలాగే కర్నూలు, అమరావతితో పాటు మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రజలు సమ్మతి తెలపాలన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు కావడం వలన ప్రాంతాలు వారిగా విభేదాలు తలెత్తవని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు పోకడల కారణంగా రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విభజన చెందిందని ఈ కారణాలుగా రాష్ట్రాల మధ్య విభేదాలు తలెత్తయని ఆయన అన్నారు. సీనియర్ వైసీపీ నేత కొణతాల మురళీకృష్ణ, 83వ వార్డు ఇన్చార్జ్ జాజుల రమేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రెండు కళ్ళ సిద్ధాంతం కారణంగా రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్ కు నష్టం వాటిల్లిందని అన్నారు. 29 గ్రామాల ప్రజల కోసం ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను తెలుగుదేశం నాయకులు పరిగణలోకితీసుకోకపోవడం అన్యాయం అన్నారు. విశాఖను కార్యనిర్వహక రాజధానిగా ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలగడంతో పాటు ప్రాంతీయ విభేదాలు తలెత్తవని, ఉత్తరా%శీ%ధ మరింత అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు విశాఖ గర్జన లోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, పెతకంశెట్టి వెంకటజగన్మోహన్రావు, బొడ్డేడ శివ,కుండల రామకృష్ణ, సకల గోవిందా, కే.యం .నాయుడు ఆళ్ల త్రినాధ, గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



పాడేరు, (విశాఖ సమాచారమ్): సి ఎం ఆదేశాల మేరకు జిల్లాల పర్యటన రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం. వి.నాగి రెడ్డి పాడేరు అక్టోబరు 12: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని రైతుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయానుబంధరంగాలకు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం. వి. నాగి రెడ్డి అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో వ్యవసాయానుబంధ రంగాల అధికారులు, గిరిజన రైతులతో వ్యవసాభివృద్ధిపై ముఖా ముఖి చర్చా కార్య క్రమాన్ని నిర్వహించి రైతుల అభిప్రాయ సేకరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.83 వేల కోట్లు కేటాయించిందన్నారు. రైతు భరోసా కింద రైతులకు రూ.25 వేల కోట్లు చెల్లించారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి ప్రభుత్వ పథకాలు చేరుకుతున్నాయని చెప్పారు. విదేశాల్లో సైతం ఈ క్రాప్ బుకింగ్ పై చర్చ జరుగుతోందని అన్నారు. వై ఎస్ సర్కార్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 96 శాతం పూర్తి చేసిందన్నారు.

రైతులకు ప్రభుత్వ పథకాలు, పాలసీలపై అవగాహన ఉండాలని పేర్కొన్నారు. కాఫీని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయడానికి ముఖ్య మంత్రి దృష్టి కి తీసుకుని వెళతానని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్లోనే ప్రభుత్వం చేస్తోందన్నారు. పసుపు కొనుగోలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకుల నుండి రుణాల మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. గిరిజన రైతులకు పంట రుణాలు అందించడానికి బ్యాంకుర్లతో చర్చించాలని ఎల్ డి ఎంను ఆదేశించారు. ప్రభుత్వ పాలసీలు, రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయం, ఉద్యాన వన పద్ధతులు ఇ క్రాప్, పంటల బీమాపై చర్చించడం జరుగుతోందని చెప్పారు.

అరకు పార్ల మెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ లెమెన్ గ్రాస్ సాగును ఏజెన్సీలో ప్రోత్సహించాలని చెప్పారు. అధిక దిగుబడులు సాధించడానికి గిరిజన రైతులకు ఉత్తమ సేవలు అందించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా ప్రోత్సాహకాలను వ్యవసాయ పనులకు వినియోగించాలన్నారు నూతన పంటల సాగును వ్యవసాయ శాఖ ప్రోత్సహించాలని చెప్పారు. సీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె. సుభద్ర మాట్లాడుతూ రైతులకు రాయితీపై వ్యవసాయ రుణాలు అందించాలన్నారు. రాజ్మా విత్తనాలు, చిక్కుల్లు, సోయా విత్తనాలు పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని సూచించారు. సబ్సిడీపై గిరిజనులకు పాడి పశువులను పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

పాడేరు మాట్లాడుతూ శాసన సభ్యురాలు కొట్ట గుళ్లి భాగ్యలక్ష్మి ఫుడ్ ప్రోసెస్సింగ్ యూనిట్లు నెలకొల్పాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత భవన నిర్మాణాల మాదిరిగా చెక్ డ్యాం నిర్మాణాలు చేపట్టి రైతులకు సాగునీరందించాలని అన్నారు. మిరియాల సాగు రైతుల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. మిరియాల నూనె తీత మిల్లులు ఏర్పాటు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవతో ఈ ఏడాది 4300 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు రైతులకు పంపిణీ చేసారని అన్నారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన వన తోటలు పెంచాలని చెప్పారు.

అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. పాడేరు, అరకు వ్యాలీలో సీతల గిడ్డంగులు నెల కొల్పితే గిరిజన ఉత్పత్తులకు మంచి గిట్టు బాటు ధర లభిస్తుందని పేర్కొన్నారు. ఏజెన్సీల అపారమైన జలసంపద ఉన్నాదని, చెక్ డ్యాంల నిర్మాణాలు చేపట్టి రైతులకు సాగునీరందించాలని చెప్పారు. రైతులకు వ్యవసాయ రుణాలు అందించడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదని అన్నారు.: జిసిసి వైర్ పర్సన్ శోభ స్వాతి రాణి మాట్లాడుతూ 2019లో 30 క్వింటాళ్ల పసుపును జిసిసి ద్వారా కొనుగోలు చేసామన్నారు. మూడు సంవత్సరాలకు సరిపడా పసుపు నిల్వలు ఉన్నాయన్నారు. రూ.కాఫీ రైతులకు అందించామన్నారు. ఏడాది 8.03 లక్షల రుణాలు

ట్రైకార్ వైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ రూ.36 కోట్ల రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసామన్నారు. వ్యవసాయ రంగంలో సాధించడానికి అధిక దిగుబడులు రైతులకు సస్యరక్షణ పద్ధతులు పై అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఐటిడి ఏ ఇన్చార్జి పి. ఓ, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, వ్యవసాయ మిషన్ సభ్యులు జె. రామారావు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్ పర్సన్ సరస్వతి, డి సి ఎం ఎస్ చైర్ పర్సన్ పి. చిన్నతల్లి, డిసిసిబి చైర్ పర్సన్ సి.హెచ్. అనిత, 11 మండలాల వ్యవసాధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు, పశు సంవర్ధక అధికారులు, కాఫీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో గిరిజన రైతుల అభిప్రాయాలను సేకరించారు. 13 మంది రైతులు వారి అభిప్రాయాలను తెలియ జేసారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గిరిజన రాగులు, సామలు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాల సాగులను ప్రోత్స హించాలి, వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలి- సీదరి మంగ్లన్న దొర: కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టాలి, చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు సాగునీరందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ధాన్యాని కొనుగోలు చేయాలి - మజ్జి రామలింగం, కాడెలి, పాడేరు మండలం. జాతీయ రహదారి నిర్మాణం వలన రైతులు పంట భూములను నష్టపోతున్నారు. ప్రత్యామ్నాయ ఆలోచనలు చేయాలి, జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్నారు. గిరిజన సమస్యపై స్పందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ను మరో రెండేళ్లు ఇక్కడే ఉండాలి.


జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ,

(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)

విశాఖపట్నం-530003







తేది : 16-10-2022, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.